


కర్నూలు గడ్డపై మూడో ప్రధాని






- గతంలో వచ్చిన మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు
- శ్రీశైలాన్ని సందర్శించిన నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పీవీ
- నేడు ప్రధాని హోదాలో రానున్న మోదీ
- కర్నూలు, శ్రీశైలంలో పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం
- 3 లక్షలకు పైగా జనసమీకరణలో కూటమి నేతలు


ఇందిరాగాంధీ


పీవీ నరసింహారావు
మాజీ ప్రధాని


మన్మోహన్‌సింగ్
మాజీ ప్రధాని


జవహర్‌లాల్ నెహ్రూ

కర్నూలు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ముఖద్వారమైన కందనవోలు గడ్డపై అడుగు పెట్టబోతున్న మూడో ప్రధానమంత్రి.. శ్రీశైల జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాలు దర్శించనున్న ఐదో ప్రధానిగా మోదీ నిలిచారు. కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు తీసుకొచ్చింది. నాలుగు స్లాబుల నుంచి రెండు స్లాబులకు కుదించింది. పలు వస్తు, సేవలకు జీఎస్టీ జీరో చేసింది. ఫలితంగా ఏడాదికి దేశ ప్రజలపై రూ.1.50 లక్షలు జీఎస్టీ భారం తగ్గనుంది. జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికి అందించాలని సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వినూత్న పద్దతులు (వేర్వేరు థీమ్స్) ద్వారా అక్టోబరు 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల కార్యక్రమాలు నిర్వహించాలని చంద్రన్న సంకల్పం. అందులో భాగంగా దేశంలోనే తొలిసారిగా కర్నూలు వేదికగా సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పేరిట గురువారం భారీ ప్రజా అవగాహన సభ నిర్వహిస్తున్నారు. నగర శివారులో రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో మూడు లక్షలకు పైగా జన సమీకరణతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సహా కూటమి పార్టీల ప్రముఖ నాయకులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కర్నూలు ఖ్యాతి జాతీయ స్థాయికి చేరనుంది. రాష్ట్ర మంత్రులు, పీఎం ప్రొగ్రాం స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో కర్నూలు, శ్రీశైలం ప్రధాని పర్యటన ఏర్పాట్లు పూర్తి చేశారు. మరి కొన్ని గంటల్లో కర్నూలు గడ్డపై ప్రధాని మోదీ అడుగు పెట్టబోతున్నారు. ఈ ఘట్టం కోసం ఎదురు చూస్తున్న కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధం అంటున్నారు.

మిగతా 9లో...



అహోబిలేశుడి సన్నిధిలో విజయేంద్ర పసాద్

ఆళ్లగడ్డ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని బుధవారం ప్రముఖ దర్శకుడు రాజమౌళి తండ్రి, రచయిత విజయేంద్ర ప్రసాద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద వరద అమృత వల్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఎగువ అహోబిలం లో కూడా అయన ప్రత్యేక పూజలు చేసి ఆలయ అర్చకుల నుంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



హోం మంత్రి అనితతో ఎంపీ సమావేశం


హోం మంత్రి అనితతో ఎంపీ బస్తిపాటి

కర్నూలు అర్బన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రధాని పర్యటన నేపథ్యంలో హోం మంత్రి అనితతో ఎంపీ బస్తిపాటి నాగరాజు బుధవారం సమావేశమయ్యారు. నగరంలోని మౌర్యఇన్ హోటల్‌లో భద్రతా చర్యలపై ఇరువురు చర్చించారు. మోదీ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత చేపట్టినట్లు తెలిపారు. కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారాయణకు క్రెడాయ్ సన్మానం

కర్నూలు అర్బన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నిర్మాణ రంగానికి చేయూత నిచ్చిన మంత్రి నారాయణను కర్నూలు క్రెడాయ్ ఛైర్మన్ గోరంట్ల రమణ ఆధ్వర్యంలో సన్మానించారు. మంత్రి జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షు డు సాయిరాంరెడ్డి, ఆర్కిటెక్ట్ రంగనాథరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఉన్నారు.


మంత్రితో క్రెడాయ్ సభ్యులు

'అర్హులందరికీ పింఛన్లు'

కర్నూలు కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అర్హులైన విభిన్న ప్రతిభావంతులందరికీ పింఛన్లు అందేలా చూస్తానని, పౌర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయనను టీడీపీ విభిన్న ప్రతిభావ ంతుల విభాగం నాయకులు ఎల్లప్ప, మక్బుల్ బాషా, దివ్యాంగ ఉద్యోగుల సంఘం కృష్ణుడు సన్మానించారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు.

శరీర నిర్మాణం ఇలా..

● కేఎంసీలో వైద్య విద్యార్థుల బాడీ పెయింటింగ్


బాడీ పెయింటింగ్‌తో కర్నూలు మెడికల్ కాలేజీ విద్యార్థులు

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మనిషి శరీర నిర్మాణం(అనాటమీ) దినోత్సవం సందర్భంగా బుధవారం వైద్య విద్యార్థులు బాడీ పెయింటింగ్‌తో ఆకట్టుకున్నారు. కేఎంసీ ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మ మాట్లాడుతూ శరీర నిర్మాణ శాస్త్రంలో పట్టు సాధిస్తే వైద్యులుగా రాణిస్తారని అన్నారు. ప్రపంచ అనాటమి దినోత్సవం సందర్భంగా బుధవారం న్యూ లెక్చరర్ గ్యాలరీలో కార్యక్రమం ఏర్పాటు చేసిన చేశారు. వైద్యులు ముందుగా శరీర నిర్మాణాన్ని తెలుసుకుంటేనే వైద్యరంగంలో ముందుకు వెళ్లవచ్చన్నారు. అనంతరం వైద్య విద్యార్థులు శరీర అంతర్గత నిర్మాణాలను బాడీ పెయింటింగ్స్‌లో చూపిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.సాయిసుధీర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.మనోజ్ కుమార్ పీజీలు పాల్గొన్నారు.

రాయలసీమకు న్యాయం చేయాలి



కర్నూలులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కర్నూలు లీగల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలుకు వస్తున్న ప్రధాని మోదీ రాయలసీమ వాసులకు న్యాయం చేయాలని సీనియర్ న్యాయవాది, రాయలసీమ అడ్వకేట్స్ జేఏసీ కన్వీనర్ వై.జయరాజు బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజనతో రాయలసీమే కాకుండా కర్నూలు జిల్లా ఎక్కువగా నష్టపోయిందన్నారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని గౌరవిస్తూ ఇకనైనా కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి అసెంబ్లీలో తీర్మాణం చేసి మరిచిపోయాన్నారు. ప్రధానమంత్రి మోదీ జోక్యం చేసుకుని హైకోర్టు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం న్యాయ రాజధాని పేరుతో ఐదు సంవత్సరాలు మభ్య పెట్టిందన్నారు.

హైకోర్టు ఏర్పాటు చేయాలి

కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలంటూ న్యాయవాదులు డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో నిరసన తెలిపారు. కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేసి అందుకు రూ.800కోట్లు ఇవ్వాలన్నారు. న్యాయవాదులు బి.చంద్రుడు, కే.ఓంకార్, పి.నాగన్న, కృష్ణమూర్తి, ఖాదర్‌బాషా, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కలాం యువతకు ఆదర్శం

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం యువతకు ఆదర్శమని ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ అన్నారు. బుధవారం బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కలాం జయంతి నిర్వహించారు. దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త కలాం అన్నారు. అధ్యాపకులు విజయశేఖర్, మల్లికార్జున, జబీన్ అక్తర్, సోమేశ్ పాల్గొన్నారు.

● ఎ.క్యాంపు షైపర్ పార్మసీ కళాశాలలో కలాం జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా.కాసర్ల సురేష్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ముగ్గురి మృతి

కర్నూలు క్రైం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వేరు వేరు ఘటనలో ముగ్గురు వ్యక్తులు కోలుకోలేక బుధవారం మృతి చెందారు. వివరాల మేరకు.. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సూర్య హాస్పిటల్ వద్ద బృందావన్ అపార్టుమెంట్స్ చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు విష్ణు వందన దేవి (51) ఈ నెల 11 వ తేదీన ఆత్మహత్యాయత్నం పాల్పడింది. ఆసుపత్రిలో చేర్పించారు. కోలుకోలేక బుధవారం మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● ఆర్.కొంతలపాడు గ్రామానికి చెందిన విజయలక్ష్మి (16) ఈ నెల 13న పురుగుల మందు తాగింది. బంధువులుఆసుపత్రిలో చేర్పించగా.. బుధవారం కోలుకోలేక ఆసుపత్రిలో మృతి చెందింది. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో జి.సింగవరంకు చెందిన బాలుడు నవీన్(4) 10వ తేదీన అగ్నిప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు.

అంగన్‌వాడీలను ఉద్యోగులుగా గుర్తించాలి


మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): అంగన్ వాడీ టీచర్లు, కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జే.లలితమ్మ డిమాండ్ చేశారు. బుధవారం కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి తమ సమస్యలను తెలిపామన్నారు. నాణ్యమైన సరుకులను ప్రభుత్వమే చేర్చాలన్నారు. చౌడేశ్వరి, పిఎం.పార్వతి పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో భరోసా

గూడూరు అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు భరోసా వచ్చిందని టీడీపీ నాయకుడు కె.రామాంజనేయులు అన్నారు. బుధవారం గూడూరులో మోదీ సభను జయప్రదం చేసేందుకు దుకాణాదారులకు, ప్రజలకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. సృజన్, రేమట వెంకటేష్, కోడుమూరు షాషావలి పాల్గొన్నారు.

మంత్రులకు కేడీసీసీబీ ఛైర్మన్ విందు


మంత్రులను సన్మానిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే దస్తగిరి

కర్నూలు రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధాని పర్యటన సందర్భంగా కర్నూలుకు వచ్చిన మంత్రులకు కేడీసీసీబీ ఛైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం విందు ఇచ్చారు. నెహ్రూనగర్‌లో నివాసంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు మధ్యాహ్న విందు ఏర్పాటు చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు, పి.నారాయణ, రవికుమార్, బీసీ.జనార్థన్‌రెడ్డి, అనిత, సబిత, నిమ్మల రామానాయుడు, సంధ్యరాణి, రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు తదితరులు ఉన్నారు.

మోదీ సభను విజయవంతం చేద్దాం

ఓర్వకల్లు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించేందుకు వస్తున్న పీఎం మోదీ సభను విజయవంతం చేయాలని టీడీపీ కన్వీనర్ గోవిందరెడ్డి కోరారు. బుధవారం ఓర్వకల్లులో మాట్లాడుతూ మండలంలోని నన్నూరు గ్రామ సమీపాన బుధవారం ప్రధాని మోదీ పర్యటనకు ప్రజలు భారీగా తరలిరావా లన్నారు. రాంభూపాల్ రెడ్డి, చెన్నూరు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, అల్లాబాబు, నాగభూషణంశెట్టి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ కన్వీనర్ గోవిందరెడ్డి

బీజేవైఎం బైక్ ర్యాలీ

కర్నూలు కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మోదీ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీజే వైఎం నాయకులు నగరంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కేశవరామ్ చౌదరి, భరత్, కాశీ, అఖిల్ పాల్గొన్నారు.


కర్నూలులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మోదీ.. గో బ్యాక్

● కోడుమూరులో వామపక్షాల నిరసన



కోడుమూరులో నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

కోడుమూరు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చని మోదీ.. గో బ్యాక్ అంటూ సీపీఎం, సీపీఐ వామపక్ష పార్టీ, ఆవాజ్ కమిటీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కోట్ల సర్కిల్లో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు శేషుకుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వని రాష్ట్రానికి ఎలా వస్తాడని ప్రశ్నించారు. కాబట్టి రాష్ట్రానికి వచ్చే అర్హత మోడీకి లేదని అన్నారు. గఫూర్‌మియా, వీరన్న, లక్ష్మన్న, గోవిందు, మహేష్, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఓటు చోరీని కప్పిపుచ్చడానికే జీఎస్టీ తగ్గింపు'

కర్నూలు రూరల్: ఓటు చోరీ నినాదానికి భయపడి మోదీ జీఎస్టీ తగ్గించారని ఏఐసీసీ సభ్యుడు, కర్నూలు కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి లక్ష్మీనరసింహ విమర్శించారు. బుధవారం ఆటోనగర్‌లో అనంత రత్నం మాదిగ ఆధ్వర్యంలో సతకాల సేకరణ నిర్వహించారు. బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీ తగ్గించి ఓట్లను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారని మండి పడ్డారు. బీజేపీని, మద్దతు ఇస్తున్న పార్టీలను మట్టి కరిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మహేంద్ర నాయుడు, జిలాని బాషా, సాంబశివుడు, బొగ్గుల హైమావతి, రజాక్, రాజశేఖర్, మధు, మద్దిలేటి పాల్గొన్నారు.

ఎస్టీ రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలి

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి, బోయలకు ఎస్టీ రిజర్వేషన్‌ను పునరుద్దరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తలారి కృష్ణ నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం బిర్లాగేటులోని వాల్మీకి కార్యాలయంలో మాట్లాడుతూ జీవో.1520, 1968 అక్టోబరు 2 నుంచి 1977 వరకు ఎస్టీ సర్టిఫికేట్ ఇచ్చారన్నారు. వివిధ కమిటీల నివేదికల అనంతరం 2017 డిసెంబరు 12న ఏపీ ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని క్యాబినెట్ తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. మల్లికార్జున, కుబేరస్వామి ఉన్నారు.


మాట్లాడుతున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు కృష్ణ నాయుడు

నగర అభివృద్ధికి నిధులు ఇవ్వాలి


నిరసన తెలుపుతున్న లాయర్స్ అసోసియేషన్ నాయకులు

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం సభ్యుడు ఇ.పుల్లారెడ్డి, బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.యాకోబు ఆధ్వర్యంలో పాతబస్టాండు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, శివారు కాలనీల్లో రోడ్లు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీహెచ్.దస్తగిరి, ఎన్.రవీంద్ర, విశ్వనాథ్, ఎం.నాగరాజు, రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

ఉర్దూ వర్సిటీ అభివృద్ధికి కృషి

కర్నూలు అర్బన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఉర్దూ వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో మాజీ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి నిర్వహించారు. బాషా ప్రాతిపదికన ఏర్పాటు చేసిన యూనివర్సిటీలకు ప్రత్యేక నిధులు, స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు ప్రవేశపెట్టాలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపకులపతి ప్రొఫెసర్ షావలీ ఖాన్ మాట్లాడుతూ పీఎంజేవీకే పతకం ద్వారా రూ.వంద కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. రిజిస్ట్రార్ వి.లోకనాథ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ కళాశాలలో..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సిల్వర్ జూబ్లీ కళాశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మైనార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా, సునీల్ రెడ్డి, పార్టీ నేతలు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి వినతి పత్రం ఇస్తున్న ఉర్దూ వర్సిటీ వీసీ

ప్రధాని పర్యటనను జయప్రదం చేయాలి

కర్నూలు అర్బన్ , అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి మోదీ పర్యటనను జయప్రదం చేయాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు నూరి మన్సూర్ ఆలీ ఖాన్ అన్నారు. బుధవారం మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం చంద్రబాబు, మంత్రులు నారాలోకేష్, టీజీ భరత్ అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు.

టీజీవీ కళాకారులకు ఆహ్వానం


పత్తి ఓబులయ్యను సన్మానించిన అధికారులు

కర్నూలు కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు గుర్తింపునిస్తోంది. అందులో భాగంగా రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ముఖ్య నిర్వహణ అధికారి మల్లికార్జున, అసిస్టెంట్ డైరెక్టర్ సుమన్ తదితరులు టీజీవీ కళాక్షేత్రం కళాకారులకు ప్రధాని పర్యటనకు రావాలని ఆహ్వానం పలికారు. టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్యను రాష్ట్ర అధికారులు బుధవారం సత్కరించారు. అనంతరం టీజీవీ కళాక్షేత్రంలోని కళాకారులకు ప్రత్యేక పాసులు అందజేశారు. కళాక్షేత్రం సభ్యులు వి.రాజారత్నం, జీవీ శ్రీనివాస రెడ్డి, సంగా ఆంజనేయులు, కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రికి వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘం ప్రతినిధులు

50శాతం సబ్సిడీతో శనగ విత్తనాలు ఇవ్వాలి

కర్నూలు అగ్రికల్చర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రైతులకు 50శాతం సబ్సిడీతో శనగ విత్తనాలు ఇవ్వాలని రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణ కోరారు. బుధవారం కర్నూలుకు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు. మార్కెట్‌లో క్వింటం శనగ విత్తనాలు రూ.6,400లు ఉంటే ప్రభుత్వం వ్యాపారస్తులకు రూ.7,800లు చెల్లించడం దారుణమన్నారు. వ్యాపారులకు ఎక్కువ ధరను చెల్లించడం వల్ల రైతులకు ఇచ్చే సబ్సిడీ తగ్గిపోయిందన్నారు. కేతవరం రైతు మేకల రంగస్వామి, బ్రాహ్మణ కొట్కూరు రైతు మృతిచెందారని వారికి పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి న్యాయం చేస్తానని, ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను ఆదేశించారు. నాయకులు వెంకటేశ్వర్లు, మద్దిలేటి, బుగ్గ రాముడు, ధర్మవరం రాఘవేంద్ర పాల్గొన్నారు.

కర్నూలు గడ్డపై మూడో ప్రధాని

(7వ పేజీ తరువాయి)

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అధికారికంగా ప్రటించబోతున్న మూడవ ప్రధాని నరేంద్రమోదీ. 2019 ఎన్నికల్లో ప్రచార సభలో పాల్గొన్నా.. బీజేపీ అగ్రనాయకుడిగా కర్నూలు ఎస్టీబీసీ మైదానంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ప్రధాని హోదాలో పాల్గొనడం ఇదే ప్రథమం. జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి బీజం వేయనున్నారు. 2,612 ఎకరాల్లో రూ.2,786 కోట్లతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి, రూ.2,886 కోట్లతో కర్నూలు పీఎస్-3 వద్ద పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం అదనపు పవర్ గ్రిడ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. 1991-96 మధ్య నంద్యాల ఎంపీగా ఉన్న ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు నంద్యాలలో పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దేశ పార్లమెంట్ చరిత్రలో అత్యధిక మెజారీతో గెలిచిన ఎంపీగా పీవీ నంద్యాల నుంచి విజయం సాధించి చరిత్ర నెలకొల్పారు. 2004లో ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లెలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కదిలించింది. ఆయన సోమయాజులపల్లెలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటంబాన్ని పరమార్శించారు. అక్కడే చెరువు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అలాగే.. శ్రీశైల జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాలు దర్శించబోతున్న ఐదవ ప్రధాని మోదీ. శ్రీశైలం జలాశయం శంకుస్థాపన, ప్రారంబోత్సవాలకు వచ్చిన గత ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, ఆ తరువాత రాజీవ్‌గాంధీ, పీవీ నరసింహారావులు శ్రీశైలం సందర్శించారు.

మోదీ పర్యటన సక్సెస్ కోసం కృషి

ఉమ్మడి జిల్లాకు రాబోతున్న ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు రాష్ట్ర పాలన, ప్రభుత్వ యంత్రాంగం సర్వశక్తులు ఒడ్డుతోంది. మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డి, టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, వంగలపుడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, రాంప్రసాద్‌రెడ్డి, సవిత సహా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు పి.తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ, అభిరుచి మధు, జనసేన ఇన్‌చార్జి చింతా సురేశ్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీలు బీటీ నాయుడు, భూంరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, బొగ్గుల దస్తగిరి, బీవీ జయనాగేశ్వర రెడ్డి, కేఈ శ్యాంబాబు, డాక్టర్ పార్థసారథి, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిత్తా జయసూర్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, నందికొట్కూరు. ఆదోని, ఆలూరు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జిలు గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు, వైకుంఠం జ్యోతి, ఎన్.రాఘవేంద్రరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి బి.వెంకటరాముడు సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు ప్రధాని పర్యటన విజయవంతం కోసం ఏర్పాట్లు, జన సమీకరణలో కృషి చేస్తున్నారు.

ప్రతి క్షణం.. ఏర్పాట్లలో నిమగ్నం

ప్రధాని మోదీ పర్యటన స్థలం ఎంపిక మొదలు సభా ప్రాంగణం, పార్కింగ్, రోడ్లు ఏర్పాటు, సౌకర్యాల కల్పన, భద్రతా, బందోబస్తు ఏర్పాట్లలో పీఎం ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతి క్షణం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రముఖ రియాల్టర్ కేజే రెడ్డికి చెందిన రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో ప్రధాని మోదీ పాల్గొనే సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభా ప్రాంగణం, 11 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. హైవే నుంచి సభా ప్రాంగణం వరకు దాదాపు 4 కిలోమీటర్లు నాలుగు వరుసల ప్రధాన రహదారి ఆధునికీకరణ చేయడం ద్వారా ఆ కాలనీ వాసులకు చిరకాల స్వప్నం ప్రధాని పర్యటన ద్వారా తీరినట్లైంది. ప్రధాని పర్యటన ఏర్పాట్లు, తరలివచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, రవాణా, తాగునీరు, ఆహారం, పారిశుధ్యం, భద్రతా, బందోబస్తు.. ఇలా వివిధ రూపాల్లో దాదాపుగా రూ.150-200 కోట్లకు పైగా ఖర్చు అవుతుందని అనధికారి అంచనా వేస్తున్నారు.

9వేల మందితో భారీ బందోబస్తు

- ఎన్ఎస్‌జీ ఆధీనంలో ఐదు కిలోమీటర్ల పరిధి..
- 29 సెక్టార్లుగా బందోబస్తు విభజన
- ఒక్కో సెక్టారుకు... ఒక్కో ఎస్పీకి బాధ్యతల అప్పగింత



మాట్లాడుతున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా



బందోబస్తుకు సిద్ధంగా ఉన్న పోలీసులు

కర్నూలు క్రైం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భారీ భద్రత మధ్య ప్రధాని పర్యటన కొనసాగనుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఆటంకాలు రాకుండా పోలీసు యంత్రాంగం భారీ చర్యలు చేపట్టింది. రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, అడిషినల్ డీజీ మధుసూదన్ రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీపీ నేరుగా రంగంలోకి దిగారు. ఇద్దరు ఐజీలు, ఐదుగురు డీఐజీలు, 43 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులు ఈ బందోబస్తులో పాల్గొననున్నారు.

- ఏపీఎస్పీ బెటాలియన్లు: ప్లాటూన్‌కు 30 మంది చొప్పున 14 ప్లాటూన్‌లు
- గ్రేహౌండ్స్ సిబ్బంది: ఒక్కో యూనిట్‌కు 30 మంది చొప్పున 4 యూనిట్లు
- ఆక్టోపస్ సిబ్బంది: ఒక్కో యూనిట్‌కు 50 మంది చొప్పున.. 2 యూనిట్లు
- ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది : ఒక్కో ప్లాటూన్‌కు 14 మంది చొప్పున 2 ప్లాటూన్‌లు దీంతో పాటు యాంటి డ్రోన్ సిబ్బంది, ఎన్ఎస్‌జీ
- ప్రధాని సెక్యూరీటీ బాధ్యతలు మొత్తం ఎన్ఎస్‌జీ ఆధ్వర్యంలో ఉంటుంది.

నో ఫ్లై డ్రోన్స్

ప్రధాని బహిరంగ సభ ప్రదేశం నుంచి చుట్టూ 5 కిలోమీటర్ల పరిధిలో నో ఫ్లై జోన్స్, నో ఫ్లై డ్రోన్స్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేశారు. ఎన్ఎస్‌జీ ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవడంతో ఓ ప్రత్యేకమైన సిస్టమ్‌ను రూపొందించారు. ఎవరైనా తెలియకుండా డ్రోన్స్ ఎగరవేసినా కూడా అవి ఆటోమేటిక్ గా కూలిపోయేలా ఏర్పాట్లు చేశారు.

నో కెమెరాలు :

మీడియా ప్రతినిధులు ఎవరూ కూడా కెమెరాలు తీసుకెళ్లకూడదు. కేవలం ఒక నోట్‌బుక్, పెన్ను మాత్రమే అనుమతిస్తారు. మీడియా ప్రతినిధులకు సెల్‌ఫోన్ల అనుమతులపై చర్చ కొనసాగుతోంది.

సెక్టార్ల విభజన ఇలా:

- సెక్టార్ - 1 (ఎయిర్ పోర్టు) : ఒక ఎస్పీ, ఒక అడిషినల్ ఎస్పీ ఆధ్వర్యంలో మొత్తం 205 మంది
- సెక్టార్ -2 (హెలిప్యాడ్) : ఎస్పీ ఆధ్వర్యంలో 245 మంది పోలీసు సిబ్బంది
- సెక్టార్ -3 (హెలిప్యాడ్ నుంచి మీటింగ్ ప్రదేశానికి): ఎస్పీ ఆధ్వర్యంలో 730 మంది
- సెక్టార్ - 4-ఎ, బీ (ఇద్దరు ఎస్పీల ఆధ్వర్యంలో 211 మంది) డయాస్ చుట్టు పక్కల
- సెక్టార్ - 5 (ముఖ్యమైన నేతల ఎంట్రీ ప్రదేశాలు, వీవీఐపీ పార్కింగ్‌లు) ఒక ఎస్పీ ఆధ్వర్యంలో 223 మంది సిబ్బంది
- సెక్టార్ - 6 (వీఐపీ గ్యాలరీలు) ఇద్దరు ఎస్పీల ఆధ్వర్యంలో 143 మంది సిబ్బంది
- సెక్టార్ - 7 (పబ్లిక్ గ్యాలరీస్) ఆరు మంది ఎస్పీల ఆధ్వర్యంలో 1137 మంది సిబ్బంది
- సెక్టార్ - 8 (క్రౌడ్ కంట్రోల్) ఇద్దరు ఎస్పీల ఆధ్వర్యంలో 386 మంది
- సెక్టార్ - 9, 10, 11 (రోడ్డు-1, 2, పార్కింగ్ ప్లేస్‌లు) 8 మంది ఎస్పీల ఆధ్వర్యంలో 1400 మంది సిబ్బంది
- సెక్టార్ - 12, 13, 14 (సెక్యూరిటీ కాంపోనెంట్) ఇద్దరు ఎస్పీల ఆధ్వర్యంలో 781 మంది సిబ్బంది, కంట్రోల్ రూమ్ పాయింట్స్
- సెక్టార్ - 15 (కాన్వాయ్) ముగ్గురు ఎస్పీల ఆధ్వర్యంలో 292 మంది సిబ్బంది
- ఇతర సెక్టార్లలో ఒక ఎస్పీ ఆధ్వర్యంలో 916 మంది సిబ్బంది
- క్రౌడ్ మేనేజ్‌మెంట్‌ను అడిషినల్ డీజీలు మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ పర్యవేక్షణలో ఉన్నాయి.
- ట్రాఫిక్ కంట్రోల్ మొత్తం డీఐజీ ఫక్కీరప్ప ఆధ్వర్యంలో కొనసాగుతుంది.
- ట్రాఫిక్ కంట్రోల్‌కే నలుగురు ఐపీఎస్ అధికారులను కేటాయించారు.

విభజన హామీలు అమలు చేయని ప్రధాని

- పర్యటనతో ప్రజాధనం వృథా తప్ప ప్రయోజనం లేదు
- నగరంలో వామపక్షాల భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయకుండా ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన దేనికోసమని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామచంద్రయ్య సూటిగా ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోడీ జిల్లా పర్యటనను నిరసిస్తూ బుధవారం సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతన నగరంలో జిల్లా పరిషత్ నుంచి కలెక్టర్ వరకు నల్లజెండాలతో భారీ నిరసన ప్రదర్శన చేశారు. ఈ ర్యాలీలో రాష్ట్రానికి ద్రోహం చేసిన నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గడం వల్ల రూ.15 వేలు మిగులుతుందని ప్రధాని, ముఖ్యమంత్రి అంటున్నారని, అదే నిజమైతే ఈ ఎనిమిది సంవత్సరాలు ప్రతి ఒక్కకిరి రూ.15 వేల భారం వేశారని అన్నారు. జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందో లేదో కానీ ప్రధాని మోదీ పర్యటన వల్ల కోట్ల రూపాయలు ప్రజాధనం మాత్రం వృథా అవుతోందని అన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం నిధులు ఇవ్వని మోదీకి రాష్ట్రానికి వచ్చే నైతిక హక్కు లేదని విమర్శించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయకుండా సంబరాలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన జిల్లా అయినప్పుడు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం, కడప స్టీల్ ప్లాంట్ కోసం ఎందుకు నిధులు కేటాయించడం లేదని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2013లో కోడుమూరు నియోజకవర్గంలో శంకుస్థాపన చేసి నత్తనడక నడుస్తున్న రైల్వే వ్యాగన్ వర్క్ షాపును పూర్తి చేసి యువకులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. విభజన హమీలపై పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌యూసీఐ రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మల్లికార్జున, నాగరాజు, సీపీఎం నగర కార్యదర్శులు టి.రాముడు, రాజశేఖర్, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నిర్మల, రాధాకృష్ణ పాల్గొన్నారు

పేగుబంధాన్ని మరిచారు..
మాతృమూర్తిని వదిలేశారు..!



వృద్ధురాలు లక్ష్మమ్మ

నేటి సభ్య సమాజంలో బంధాలు భారమవుతున్నాయి.. మానవత్వం మంట గలిసిపోతోంది.. నవమాసాలు మోసిన పేగుబంధాన్ని మరిచిపోతున్నారు. వృద్ధాప్యంలో అమ్మను అక్కున చేర్చుకోవాల్సిన కొడుకులే కర్కశులుగా మారుతున్నారు. బిడ్డకు చిన్నపాటి కష్టమొచ్చినా నేను అంటూ ముందుండే త్యాగమూర్తి అమ్మ.. సృష్టిలోనే అమూల్యమైన బంధం అమ్మ.. అమ్మఒడిలో ఆడిన ఆటలు వీరికి గుర్తుకు లేవా.. ఆమె చేయి పట్టుకొని వేసిన అడుగులు విస్మరించారా.. అసలేమైంది ఈ పుత్రరత్నాలకు.. ఎందుకు అమ్మను ఇంత క్షోభకు గురి చేస్తున్నారు.. వృద్ధాప్యంలో ఉన్న కన్నతల్లినే రోడ్డున వదిలేశారు కొడుకులు.. ఈఘటన ఆదోని పట్టణంలో చోటుచేసుకుంది. లక్ష్మమ్మది కర్ణాటకలోని బళ్లారి జిల్లా సిరుగుప్ప తాలుకా బూదిగుంప స్వగ్రామం. హొళగుంద మండలం హెబ్బటం గ్రామానికి చెందిన సవారప్పతో లక్ష్మమ్మకు వివాహమైంది. ఈమెకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. భర్త సవారప్ప బతుకు దెరువు కోసం బూదిగుంప గ్రామానికి వలసవెళ్లాడు. అక్కడే స్థిరపడి పిల్లలందరికీ పెళ్లిళ్లు చేశారు. సవారప్ప కొన్నేళ్ల క్రితం మృతిచెందాడు. లక్ష్మమ్మ ఒంటరైంది. కొడుకులు తల్లిని భారంగా భావించారు. ఆస్పత్రికి తీసుకెళ్తానని చెప్పి కొడుకు రమేష్ ఆమెను బస్సులో ఆదోనికి తీసుకొచ్చాడు. పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్‌లో ఉన్న కృష్ణుడు దేవాలయం సమీపంలో ఆమెను దింపి, మళ్లీ వస్తానని వదిలి వెళ్లిపోయాడు. రెండు రోజులపాటు అన్నం, నీళ్లు లేక ఆ 90 సంవత్సరాల వృద్ధురాలు రోడ్డుపై ఉండి ఇబ్బందులు పడింది. గమనించిన చుట్టుపక్కల ఇళ్లవారు మానవత్వంతో స్పందించారు. ఆమెకు భోజనం పెట్టారు. అనాథాశ్రమానికి సమాచారం అందించారు. ఆశ్రమ నిర్వాహకులు వెంటనే వచ్చి ఆమెను తీసుకెళ్లి అలనా, పాలనా చూస్తున్నారు. ఆవృద్ధురాలికి హొళగుంద మండలం హెబ్బటంలో ఐదెకరాల పొలం ఉన్నట్లు తెలిసింది. ఈ ఆస్తి కోర్టు వివాదంలో ఉంది. ఆస్తి కోసమే కొడుకులు కన్నతల్లిని దూరం చేసుకున్నారా? అన్న అను మానాలు వ్యక్తమవుతున్నాయి. మాతృమూర్తిని వీధిన పడేసిన వారిపై చర్యపై తీసుకోవాలని మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి, ప్రజలు, మానవ హక్కుల సంఘాలు కోరుతున్నాయి. ● **ఆదోని, ఆంధ్రజ్యోతి**

పటిష్ట భద్రత

- నిరసనలు, ధర్నాలు నిషేధం: ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా పోలీసు శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పది రోజులుగా అన్ని చర్యలు చేపట్టామన్నారు. సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ప్రణాళిక ప్రకారం అధికారుల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. నాయకులు, ప్రజలు ఎవరికి కేటాయించిన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి. అన్ని ప్రదేశాల్లో కార్డెన్‌సెర్చ్ చేపట్టామని, ప్రధాని బహిరంగ సభకు సమీపంలో, సభకు వెళ్లే మార్గంలో ఎవరూ కూడా వీడియోలు, ఫొటోలు తీయరాదని, అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. అన్ని ప్రధాన ప్రదేశాల్లో ఐపీఎస్ అధికారుల ఆధ్వర్యంలో నిఘా కట్టుదిట్టం చేశామని, ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.


మేకల మందపై దూసుకెళ్లిన బస్సు

- 15 మేకలు మృతి, రూ. 2లక్షల నష్టం

ఎమ్మిగనూరు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు - ఆదోని జాతీయ రహదారిలోని నలంద బీఈడీ కళాశాల సమీపంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని బస్సు మేకల మందపై దూసుకెళ్లింది. దీంతో వెంకటగిరి గ్రామానికి చెందిన గొల్ల తిమ్మప్పకు చెందిన 15 మేకలు మృతి చెందగా మరో ఐదు మేకలు తీవ్రంగా గాయపడ్డాయి. గ్రామస్థులు తెలిపిన సమాచారం మేరకు.. మేకల యజమాని గొల్ల తిమ్మప్ప తనకున్న మేకలను గొర్రెల మందలో కలిపి మేపుకుంటున్నాడు. ఈ క్రమంలో నలంద కళాశాల సమీపంలో ఉన్న ఓ రైతుల పొలంలో మంగళవారం రాత్రి గొర్రెలతో పాటు మేకల మందను నిలిపారు. అయితే ఉన్నట్టుండి వర్షం రావటంతో మేకలు పక్కనే ఉన్న రోడ్డుపైకి వచ్చాయి. అదే సమయంలో గుర్తు తెలియని బస్సు వేగంగా వస్తు మేకల మందపై దూసుకెళ్లింది. దీంతో 12 మేకలు అక్కడి కక్కడే మృతి చెందగా మరో మూడు మేకలు బుధవారం మృతి చెందాయి. అలాగే మరో ఐదు మేకలు గాయపడ్డాయి. దీంతో దాదాపు రూ. 2లక్షలు నష్టం వాటిల్లినట్లు గ్రామాస్తులు పేర్కొంటున్నారు. మేకలను పెంచి పోషిస్తు జీవనం సాగిస్తున్న గొల్లతిమ్మప్పకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

అవుకు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇస్రానాయక్ తండాకు చెందిన రైతు నీటూనాయక్ (55) రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందాడు. వివరాలు నీటూనాయక్ తనకున్న రెండు ఎకరాల పొలంలో పొగాకు, వరి పంటను సాగు చేశాడు. ఉదయం అవుకుకు వచ్చి భూమి మందులు, పిచికారీ మందులు కొనుగోలు చేశాడు. ఆటోలో మందులను తీసుకొని ఊరికి బయలుదేరాడు. అవుకు సమీపంలోని పెట్రోల్ బంకు వద్దకు వచ్చే సరికి వర్షం పడటంతో రోడ్డు పక్కకు ఆటోను ఆపి మందులపై టార్పాలిన్ పట్టను కప్పుతుండగా వెనక నుంచి లారీ వచ్చి నీటూనాయక్‌ను ఢీకొట్టింది. రెండు కాళ్లు విరిగిపోయాయి. 108 సిబ్బంది అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య జయలక్ష్మీభాయి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.



నీటూ నాయక్ (ఫైల్)

ఒడిశా విద్యాశాఖ కమిషనర్‌గా అవుకు వాసి తిరుమలనాయక్

అవుకు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన డాక్టర్ తిరుమలనాయక్ ఐఏఎస్ అంచెలంచెలుగా ఎదిగి యువతకు ఆదర్శంగా నిలిచారు. బుధవారం ఒడిశాలోని భువనేశ్వర్ సచివాలయంలో ప్రభుత్వ పాఠశాల అండ్ సామూహిక విద్యాశాఖ కమిషనర్ కమ్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. 2004లో పశువైద్యాధికారిగా ఉద్యోగంలో చేరి పట్టుదలతో చదివి ఐఏస్ సాధించారు. 2008లో జాతీయ స్థాయిలో 450 ర్యాంకు సాధించి ఒడిశా క్యాడర్ నుంచి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. 2009 లో ముస్సోరిలో ట్రైనింగ్ పొంది 2010లో ఒడిశాలోని బాలాసోర్ జిల్లా ట్రైనీ కలెక్టర్‌గా విధుల్లో చేరాడు. 2011లో బంజీనగర్ జిల్లా సబ్ కలెక్టర్‌గా, 2012లో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, 2013లో కందమాల్ కలెక్టర్‌గా పనిచేశారు. 2019లో లేబర్ కమిషనర్‌గా, 2023లో అడిషనల్ సీఈవోగా, 2024 జూలై నెలలో ఒడిశా రాష్ట్ర ఎన్నికల సీఈవోగా నియమితులయ్యారు. భువనేశ్వర్ డెవలప్‌మెంట్ అథారిటీ (బీడీఏ) వైస్ చైర్మన్‌గా, ఎండీగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. తిరుమల నాయక్ ప్రతిభ పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



గూగుల్ రాకతో మహర్దశ

- రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి

కొత్తపల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విశాఖకు గూగుల్ రాకతో రాష్ట్రానికి మహర్దశ రానుందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి తెలిపారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య ఆధ్వర్యంలో గురుమూర్తితో పాటు నియోజకవర్గ అబ్జర్వర్ దేవెళ్ల మురళి ఆపార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ రూ.1.36లక్షల కోట్లతో పెట్టుబడులతో రానున్నారన్నారు. దీంతో సుమారు 2లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు రానున్నట్లు చెప్పారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాదుకు మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తీసుకువచ్చి హైదరాబా దును సైబరాబాదుగా మార్చారని గుర్తుకు చేశారు. నేడు ఏపీలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ విశాఖను సాంకేతిక నగరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రధాని బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, స్థానిక టీడీపీ నాయకులు ఉన్నారు.

గుండ్రేవుల ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలి

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నగర అధ్యక్షుడు కాశన్న ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కర్నూలు అభివృద్ధికి నిధులు, హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

శ్రీశైలంలో చిరుత మృతి

శ్రీశైలం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అనుమానస్పద స్థితిలో చిరుత మృతి సంఘటన వెలుగు చూసింది. శ్రీశైలం పాతళగంగ మండపం సమీపంలో అక్కడ నివాసం ఉంటున్న కాలనీ వాసులు బుధవారం అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఘటనా అటవీశాఖ ఆత్మకూరు డీఎఫ్‌వో విఘ్నేష్ అప్పావ్, సబ్ డీఎఫ్‌వో బబితా పరిశీలించారు. మృతికి గల కారణాలు పోస్టుమార్టం నిర్వహించిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీఎఫ్‌వో తెలిపారు.



విద్యాహక్కుల వేదిక సభ్యుడిగా హృదయ రాజు

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత విద్యాహక్కుల జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఏపీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు ఎంపికయ్యారు. ఈయన ఎన్నిక పట్ల ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నవంబరు 14న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేయనున్న నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

- విభజన హామీలు అమలు చేయాలి
- నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్



మాట్లాడుతున్నలక్ష్మీనరసింహ యాదవ్

కల్లూరు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ఏఐసీసీ సభ్యుడు, నంద్యాల డీసీసీ అధ్యక్షుడు జె.లక్ష్మీనరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. నగరంలోని దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో స్థానికులు ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిదేళ్లుగా జీఎస్టీ పేరుతో ప్రజల నుంచి దోచుకున్న డబ్బు రూ.200 కోట్లు ఖర్చుపెట్టి జీఎస్టీ తగ్గించామని ఉత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు మరిచిందని, విభజన హామీల్లో పెట్టిన ప్రధానమైన ప్రత్యేకహోదా ఏమైందని ప్రశ్నించారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పి అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, వైసీపీ కేంద్రంలోని మోదీకి మద్దతుగా ఉన్నా ఏపీకి తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ 11 సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తుంటే బీసీ ప్రధాని అని చెప్పుకునే మోదీ బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ రాయలసీమ డిక్లరేషన్‌లో రెండో రాజధాని నిర్మిస్తామని చెప్పి రాయలసీమ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని లక్ష్మీనరసింహయాదవ్ అన్నారు. ఆపార్టీ డోన్ ఇన్‌చార్జి గార్లపాటి మద్దిలేటిస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, జనార్దన్, పఠాన్‌హబీబ్‌ఖాన్, రజాక్‌వలి, సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన ఏర్పాట్ల పరిశీలన

గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లు

మద్దికెర, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రద్దీ నియంత్రణ కోసం గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జల్నా-తిరుచానూరు ప్రత్యేక రైలు (07653) ఈ నెల 19 నుంచి నవంబరు 30 వరకు ఆదివారాల్లో నడపుతామన్నారు. ఈ రైలు పార్బూరు, సేలు, పర్బని, గంగాఖేర్, వర్లి, వైజోనాథ్, లాతూరు రోడ్డు, లాతూరు, దారిషిప్, బర్సి టౌన్, కురుద్వాడి, షోలాపూర్, దుధని, గంగాపూర్ రోడ్డు, కలబురగి, షాభాబాద్, వాడి, యాదగిరి, క్రిష్టా, రాయచూరు, మంత్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లె, పీలేరు, పాకాల, తిరుపతి స్టేషన్ల మీదుగా తిరుచానూరుకు చేరుకుంటుందన్నారు. తిరుచానూరు-జల్నా ప్రత్యేక రైలు (07654) ఈ నెల 20 నుంచి డిసెంబరు 1 వరకు సోమవారాల్లో నడపనున్నట్లు తెలియజేశారు. ఈ రైలు రేణిగుంట, రాజంపేట, కడప, యర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, క్రిష్టా, యాదగిరి, వాడి, షాభాబాద్, కలబురగి, గగాపూర్ రోడ్డు, దుధాని, షోలాపూర్, కురుద్వాడీ, బర్సిటౌన్, లాతూరు, లాతూరు రోడ్డు, వర్లి, వైజోనాథ్, గంగాఖేర్, పర్బనీ, సేలు, పార్బూర్ స్టేషన్ల మీదుగా జల్నాకు చేరుతుందన్నారు.

సర్వీసులు రద్దు: గుంతకల్లు మీదుగా వెళ్లే రెండు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలియజేశారు. జల్నా-తిరుచానూరు (07601) ప్రత్యేక రైలును ఈ నెల 29 నుంచి 26వరకు, దీని తిరుగు ప్రయాణపు రైలు (07602)ను ఈ నెల 20 నుంచి 27 వరకు రద్దు పరిచినట్లు తెలిపారు.

ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వ వెనక్కి తీసుకోవాలని పీడీఎస్‌వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం మహల్తి ఫంక్షన్ హాల్‌లో పీడీఎస్‌వో జిల్లా మహాసభ జిల్లా కన్వీనర్ తిరుమలేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలల పీపీపీ విధానంపై వ్యతిరేకత ఉన్నా కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదని దీనిపై ఎంత లాభముందో స్పష్టమవుతుందన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, నాయకులు తేజ, రాజేష్, సురేంద్ర, ఇమ్రాన్, స్వామి, వసంత, నికిత, శ్రావణి పాల్గొన్నారు.

పత్తికొండ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లు సమన్వయకమిటి ఆధ్వర్యంలో చురుగ్గా సాగుతున్నాయి. కమిటీ సభ్యుల్లో ఒకరైన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు రాష్ట్రనాయకులు అచ్చెన్నాయుడు, పత్తిపాటి పుల్లారావు, ఉగ్రనరసింహులు, ఆదినారాయణ, బాబ్జీ, పార్థసారదిలతో కలసి బుధవారం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. భారీ జనసమీకరణతో నిర్వహించనున్న సభలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, పత్తికొండ నియోజకవర్గం నుంచి 30వేల మంది ప్రజలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

తుగ్గలి: కర్నూలులో గురువారం జరిగే సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ వల్లె వెంకటేశ్ అన్నారు. బుధవారం మండలంలోని తుగ్గలి, తదితర గ్రామాల్లో ప్రధాని మోదీ నేడు కర్నూలులో నిర్వహించే సభకు తరలిరావాలని రథయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎడవలి తిమ్మప్ప, సంగాల క్రిష్ణ, రాంపురం మల్లయ్య, బీజేపీ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

వెల్దుర్తి: ప్రధానమంత్రి సభను జయప్రదం చేయాలని టీడీపీ జిల్లా నాయకుడు సుబ్బారాయుడు అన్నారు. బుధవారం ఎంపీడీఓ


ఏర్పాట్లలో అచ్చెన్నాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

కార్యాలయంలో ఎంపీడీఓ సుహాసినమ్మతో కలిసి సమీక్షించారు. అలాగే మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడు తన స్వగృహంలో, టీడీపీ మండల కన్వీనర్ బలరాంగౌడు, సింగిల్‌విండో చైర్మన్ రమాకాంత్‌రెడ్డి స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

గోడ కూలి ఎద్దుల మృతి

హొళగుంద, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వందవాగాలి లోని బసవన్న కట్ట వద్ద ఉన్న బోయ బండారి ఉరుకుందప్పకు చెందిన మేలు జాతి రెండు ఎద్దులు గోడ కూలీ మృతి చెందినట్లు స్థానికులు బాధితుడు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రాతి రాళ్ల గోడ పగుళ్లకు గురైనట్లు తెలిపారు. గురువారం ఉదయం ఎద్దులను పొలం తీసుకెళ్లి పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన రైతలు తన ఇంటి వెనకవైపు ఉన్న గోడ పక్కనే వాటిని ఉంచడంతో ఉన్నట్టుండి గోడ ఒక్కసారిగా ఎద్దులపై పడటం తో ఊపిరి ఆడక ఎద్దులు మృతి చెందిన వార్త గ్రామంలో తెలియగానే గ్రామస్థులు పెద్ద సంఖ్యలో వచ్చి గోడశిథిలాల క్రింద ఉన్న ఎద్దులను బయటకు వెలికి తీశారు. అప్పటికే అవి మృతి చెందడంతో రైతు కన్నీటి పర్యంతం అయ్యాడు. రెండు లక్షల రూపాలయలకు పైగా నష్టం వాటిలినట్లు బాధితుడు తెలిపాడు.

మోదీ సభను విజయవంతం చేద్దాం

ఆదోని టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచాధినేత ప్రధాని మోదీ కర్నూలు జిల్లాలో పర్యటించడం జిల్లా వాసులకు ఎంతో గర్వకారణమని, గురువారం కర్నూలు లో జరిగే ఆయన సభను విజయవంతం చేద్దామని బీజేపీ టౌన్ సెంట్రల్ అధ్యక్షుడు తోవి నాగార్జున, సెంట్రల్ ఉపాధ్యక్షుడు మరియాని చెన్నబసన్న అన్నారు. బుధవారం వీరు మాట్లాడుతూ మోదీ చొరవతో కర్నూలు జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేందే అవకాశం ఉందని, ఇప్పటికే అనేక పరిశ్రమలు కొద్ది కాలంలోనే ప్రారంభం అయ్యే అవకాశం ఉందన్నారు. జీఎస్టీ తగ్గుదల తో సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. మమత లోకేష్, నరసింహులు, మాబాషా, బోయ మహాదేవ్, రఘు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సమావేశం

హొళగుంద, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : హొళగుంద ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించినట్లు ఎంపీడీవో విజయలలితా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను లేవనెత్తారు. హొళగుంద ఎంపీటీసీ మల్లయ్య మాట్లాడుతూ గోకులం షెడ్డు మంజూరు ,చేయడంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు చోటు చేసుకుంది. తహసీల్దార్ నిజాముద్దీన్ పంపితే ఎలా అని, మండల స్థాయి అధికారలు సమావేశాలకు రానప్పుడు సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని పలువురు ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవోఆర్‌డీ చక్రవర్తి, హౌసింగ్ ఏఈ వర్మ, ఎంపీటీసీలు శివన్న, మల్లయ్య పాల్గొన్నారు.

శబరిమలకు 17వ మహా పాదయాత్ర

ఆదోని టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఆదోని పట్టణం నుండి శబరిమల వరకు 17వ మహా పాదయాత్రగా బుధవారం అయ్యప్ప భక్తులు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. గత 16 సంవత్సరాలుగా పాదయాత్రగా అయ్యప్ప దర్శనానికి వెళ్తున్న భక్త బృందానికి ప్రజలు పట్టణ పొలిమేరల వరకు వారి పాదాలకు నీళ్లు వేస్తూ, టెంకాయలు సమర్పించుకొన్నారు. గురుస్వామి శ్రీనివాస ఆచారి మాట్లాడుతూ, స్వామి వారి దయతో తాము 16 సార్లు నిర్వహించిన ఏ పాదయాత్రలో కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదన్నారు. అయ్యప్ప మాలధారులు ఒక్కసారైనా పాదయాత్రగా శబరిమలకు వెళ్ళి రావాల్సిన ఆచారాన్ని పాటించాలని సూచించారు.

విభజన హామీ అమలులో తీరని అన్యాయం

ఆస్పరి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని మోడీ పర్యటన వ్యతిరేకిస్తూ సీపీఎం కార్యదర్శి బాలకృష్ణ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి రాస్తారోకో నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు రమేష్, ఆంజనేయ, ఉరుకుందప్ప, రామాంజనేయ, లక్ష్మన్న, రవి, పురుషోత్తం, హనుమంతు, కృష్ణ పాల్గొన్నారు.

వైద్యసేవలు బంద్

మద్దికెర, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. వైద్యులు సమ్మెలోకి వెళ్లడంతో గ్రామీణ ప్రాంతాలకు 104 వైద్యసేవలు నిలిచిపోయాయి. మండలంలో మొత్తం 11 గ్రామాలు ఉండగా.. మండలానికి మద్దికెర ప్రభుత్వ వైద్యశాల ఉంది. మండలంలో 40వేలకు పైగా జనాభా ఉన్నారు. గత పదిహేను రోజుల నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసే డాక్టర్లు, సమ్మెలో ఉండటంతో వైద్యసేవలు నిలిచిపోయాయి. మద్దికెర ప్రభుత్వ వైద్యశాలలో ఇద్దరు డాక్టర్లు ఉండగా.. ఒక డాక్టర్ వైద్యశాలలో ఓపీ చూసుకోగా.. మరో డాక్టర్ 104 ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి వైద్యసేవలు అందించేవారు. గ్రామాలకు 104 సేవలు నిలిచిపోవడంతో ప్రజలకు వైద్యసేవలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందించకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి


అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

పత్తికొండ టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత అబ్దుల్‌కలాం జయంతి వేడుకలను బుధవారం పత్తికొండలో ఘనంగా జరిగాయి. స్థానిక యువ స్పందన స్టడీ సర్కిల్‌లో యువ స్పందన సొసైటీ అధ్యక్షులు లక&న్న ఆధ్వర్యంలో అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్‌కలాం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ శోభారాణి, కాజానబి తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర: మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ డా.ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని శ్రీవిద్యాసాయి కళాశాల ఎండీ వెంకట మాధవ్, ప్రిన్సిపల్ బాలసునీత అన్నారు. బుధవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకుని స్థానిక శ్రీ విద్యాసాయి కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

'మోదీ పర్యటనపై జగన్ ఎందుకు మాట్లాడడం లేదు?'

ఆదోని రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వని మోదీ పర్యటనపై జగన్ ఎందుకు మాట్లాడడం లేదని వామపక్షాల నాయకులు ప్రశ్నించారు. బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో మోడీ పర్యటనను నిరసిస్తూ, పట్టణంలో నల్లబెలూన్లతో నిరసన తెలియజేశారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఆస్పరి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న బాలింతలు, చిన్నారులకు చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఎంపీడీఓ గీతావాణి, సీడీపీఓ మద్దమ్మ, సర్పంచ్ మూలింటి రాధమ్మ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాల నుంచి పీచు పదార్థాం, ప్రొటీన్, ఐరన్, మాంగనీస్, విటమిన్స్ మినరల్స్ సమృద్ధిగా కలిగి ఉంటాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, సరోజమ్మలు పాల్గొన్నారు.

ప్రధాని సభకు బస్సులు

దేవనకొండ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నేడు కర్నూలు వద్ద నన్నూరులో జరిగే ప్రధాని సభకు మండలం నుండి 90 బస్సులు ఆయా గ్రామాలకు బుధవారం వచ్చిన్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. ఒకో బస్సులో 50 మంది సభ్యులు, సచివాలయ సిబ్బంది ఒకరు, కూటమీ నాయకులు ఒకరు ఉండనున్నట్లు తెలిపారు. బస్సులలో, ప్రత్యేక వాహనాలలో సభకు వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని వాల్మీకి చైర్‌పర్సన్ బొజ్జమ్మ, కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ కూటమి నేతలకు సూచించారు.

ఆదోని రూరల్: కర్నూలుకు నేడు రానున్న ప్రధానమంత్రి మోడీ పర్యటనను జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల లైజనింగ్ అధికారి ఎంపీడీవో జనార్దన్ తెలిపారు. బుధవారం మండల కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ఆయా గ్రామాల లైజనింగ్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో 35సచివాలయాల పరిధిలో 46గ్రామాలు ఉన్నాయని, ఈ గ్రామాలన్నింటికి 65 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లైజనింగ్ అధికారులు కృష్ణమూర్తి, ఈరన్న, సుధాకర్, రవి కుమార్‌లు పాల్గొన్నారు

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం


ఆస్పరిలో మాట్లాడుతున్న వైకుంఠం జ్యోతి

ఆస్పరి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భారతదేశం అభివృద్ధి చెందాలంటే దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రాభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, ఆలూరు అబ్జర్వర్ గంజి నాగరాజు, బుజ్జమ్మ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్యబాబు, మాజీ ఎంపీపీ కృష్ణయాదవ్, ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేష్, ఎంపీడీఓ గీతావాణి, జీవన్‌కుమార్, గోవిందు, నరసప్ప, రాఘవేంద్ర, రాజకుమార్, వెంకటేష్, ప్రభాకర్, నాగేంద్ర, రాజశేఖర్, మధు, శశిరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

ఆలూరు: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్తిబాబు, ఆలూరు పరిశీలకులు గంజి నాగరాజు అన్నారు. బుధవారం ఆలూరు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ప్రధాని నరేంద్రమోదీ కర్నూలు సభ ఏర్పాట్లపై చర్చించారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర నేత వైకుంఠం శివప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్, మండల కన్వీనర్ అశోక్, నాయకులు నరసప్ప, శీనప్ప, ప్రకాష్, దేవేంద్ర, కృష్ణయాదవ్, జీవన్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, మనేకుర్తి రాజశేఖర్, రెహమాన్, బొగ్గుల ఈరన్న, సర్పంచ్ రాజశేఖర్, కురువ హనుమప్ప, లక&న్న, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలి


పత్తికొండలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

పత్తికొండ టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలని పత్తికొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుబాబు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలని కోర్టు విధులను బహిష్కరించి న్యాయవాదులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగేష్, నారాయణస్వామి, కృష్ణయ్య నరసింహ ఆచారి, దామోదర ఆచారి, అరుణ్, నాగరాజు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ రాష్ట్ర మాజీ కౌన్సిలర్ నరసింహులు కోరారు. బుధవారం ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ నాగేంద్రప్ప అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి నోచుకోలేదన్నారు. నాయకులు శ్రీనివాసులు, కాశీ విశ్వనాథ్ శాస్త్రి, జ్యోతిమూర్తి, తిమ్మప్ప, అయ్యప్ప పాల్గొన్నారు.

స్వర్ణామృత ప్రాశనం మందు పంపిణీ

ఆదోని టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆర్య, వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఆవోపా) ఆధ్వర్యంలో, వికాస తరంగిణి వారి సహకారంతో బుధవారం స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో చిన్నారులకు స్వర్ణామృత ప్రాసనం మందును అందజేశారు. సంస్థ అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా, కార్యక్రమ సౌజన్య కర్త కాకుబాల్ నాగేష్ మాట్లాడుతూ, 17వ సారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో 223 మంది చిన్నారులకు రోగనిరోధక శక్తిని పెంచే ఈ అపురూపమైన మందును పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనాథ్ గుప్తా, రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లు, ప్రతాప్, ఈరన్న శెట్టి, మహిళా విభాగ్ అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు మమత శ్రీ, శ్రీదేవి, అనిత, మైత్రేయి, మణి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి సాయం


డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న స్నేహితులు

వెల్దుర్తి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన వెల్దుర్తి నివాసి అయిన అలీబాషా అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో 2003-04 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులంతా కలిసి రూ.50వేలు సేకరించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. రాజు, మద్దయ్య, బాలు, సుధాకర్, సందీప్, చిన్న, సంజీవ్, దస్తు, ప్రసాద్, జాకీర్, నాగిరెడ్డి, శ్రావణ్, హరికృష్ణ, కంబగిరి, రాఘవేంద్ర, శేఖర్, షఫి పాల్గొన్నారు.

రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని పీడీఎస్‌యూ, జిల్లా అధ్యక్షుడు అఖండ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి దస్తగిరి డిమాండ్ చేశారు. బుధవారం ఆర్ట్స్ కళాశాల ప్రధాన రహదారిపై ప్రధానమంత్రి మోదీ పర్యటనను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, మోహన్, శేఖర్ ఆజీ హుసేనీ, ఆచారి ధను, కార్తీక్, బసవ, మల్లి పాల్గొన్నారు.

వేరుశనగ దిగుబడి అంతంత మాత్రమే

మద్దికెర, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ దిగుబడి అంతంత మాత్రమేనని వ్యవసాయ విస్తరణాధికారి బోజరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని హంపా, కొత్తపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలోపంట కోత ప్రయోగాలు చేసి విత్తన దిగుబడి ఎంత వచ్చిందో తూకం వేశారు. దిగుబడికి సంబంధించిన విత్తనాలను జిల్లా అధికారులకు పంపించినట్లు తెలిపారు.

నేడు మార్కెట్ యార్డ్‌కు సెలవు

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు పర్యటన వల్ల నేడు మార్కెట్ యార్డ్‌కు సెలవు ప్రకటించినట్లు కార్యదర్శి గోవిందు తెలిపారు. రైతులు తమ పంట ఉత్పత్తులను విక్రయానికి తీసుకురావద్దని కోరారు. ప్రధానమంత్రి సభకు వ్యాపారులు, దుకాణదారులు, హమాలీలు, కూలీలు వెళుతున్నారని వారి విజ్ఞప్తి మేరకు సెలవు ప్రకటించామన్నారు.

ప్రధాని పర్యటనకు
భారీ సంఖ్యలో తరలి రావాలి

నందవరం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి హజరైయ్యే కర్నూలు సభలో ప్రసంగించ బోయే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పెద్దఎత్తున సభకు తరలి రావాలని బీజేపీ నియోజకవర్గ నాయకులు గురురాజారావు పిలుపునిచ్చారు. బుధవారం నందవరం బీజేపీ పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మా ట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ దేశ ఆర్థిక వ్యవస్థకు బలానిచ్చాయన్నారు. మోదీ ఆలోచనలకు ప్రతి బింబమని కొనియాడారు. నందవరం మండలం నుంచి 5వేల మందిని సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. దేశాభివృద్ధి ప్రధాని మోదీతోనే సాధ్యామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్నగౌడు, తోట పాండు, శివ, సుభాన్, కాశిం, గని, దస్తగిరి, శ్రీనావాసులు, డండు వీరేష్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

కోసిగి: ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను కూటమి నాయకులు, అధికారులు విజయవంతం చేయాలని కోసిగిలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కూటమి సమన్వయ కమిటి కార్యక్రమాన్ని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం, కందుకూరు ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, ఇంటూరి నాగేశ్వరరావు, మంత్రాలయం పరిశీలకులు నెట్టు వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

'ప్రత్యేక హోదా ఇవ్వాలి'

నందవరం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హమీలు ఇంతవరకు నెరవేర్చలేదని వాటిని ప్రారంభించి కర్నూలుకు ప్రధాని మోదీ అడుగు పెట్టాలని వామపక్ష నాయకులు, పంపన్నగౌడు, సోమేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ మండల పార్టీ కన్వీనర్ గిడ్డయ్య ఆ్వర్యంలో నందవరం బస్టాంబ్‌లో గో బ్యాక్ మోధీ అంటు నిరసన కార్యక్రమంతో పాటు దర్నా నిర్వహించారు. మూ డవ సారి మోదీ ప్రదాని అయిన రాష్ట్రంకు చేసిన అభివృద్ధి, ఇచ్చిన నిథు లు ఏమీ లేవని ఎద్దేవ చేశారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుయిన పట్టించుకోరు. ప్రాజెక్టులు పూర్తి చేయక, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయలేక గొప్పలు చెప్పుకునెందకు ఈ జీఎస్టీ అన్నారు. దీని వల్ల ఎవ్వరికి ఉపయోగం లేదన్నారు. కార్యక్రమలో దేవరాజు, బీమన్న, నరసయ్య, రామలింగడు, మిన్నాల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి రైతు కంట కన్నీరు

కోసిగి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఉల్లి రైతు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఏడాది కాలంగా ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో ఉల్లి రైతులు కంట కన్నీరు పెడుతున్నారు. రూ.లక్షలు పెట్టుబడులు పెట్టి ఉల్లి పంట చేతికొచ్చే సమయానికి ధర లేకపోవడంతో అధిక వర్షాల వల్ల ఉల్లి పంటకు చెడుగు రావడంతో రైతులు చేసేదేమీ లేక ఉల్లి పంటను రూటవేటర్‌తో పంటను దున్నేస్తున్నారు. కోసిగి, చింతకుంట గ్రామానికి చెందిన రైతులు బాబాయి వీరేష్, మాన్వి వెంకటరెడ్డికి ఇద్దరికి సంబందించి 8 ఎకరాల్లో ఉల్లి పంటను బుధవారం రూటవేటర్‌తో పంటను ధ్వంసం చేశారు. పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతోనే దున్నేశామని, సుమారు రూ.6లక్షల వరకు పెట్టుబడులు పెట్టి కంటితడి పెట్టారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు. హార్టికల్చర్ అధికారులు మండలంలో పట్టించుకోవడం లేదని, కనీసం ఉల్లి పంటకు నష్టపరిహారం కూడా రాయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మోదీ సభను జయప్రదం చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు


మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మన్న

కౌతాళం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణ తరువాత మొట్టమొదటి సారి వస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కూటమి నాయకులకు, కార్యకర్తలకు పిలుపుని చ్చారు. మండల పరిధిలోని రాజానగర్ క్యాంపు నందు కౌతాళం సహకారం సంఘం చైర్మన్ వెంకటపతిరాజు స్వగృహం నందు బుధ వారం మం డల స్థాయి కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రాలయం నయోజకవర్గ పరిశీలకుడు వెంకటేశ్వర్లు, కందుకూరు, కల్యాణదుర్గం ఎమ్మెల్యే నాగేశ్వరరావు, కాల్వ శ్రీనివాసులు మంత్రాల యం నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి హాజర య్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గురువారం దేశ ప్రధాని నరేంద్ర కుమార్ రెడ్డి మొట్టమొదటి సారిగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం దేశంలో మొదటి సారిగా మన కర్నూలు లో సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని ప్రధాని పర్యటన సందర్బంగా కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రధాని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మండలానికి 44 బస్సులను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు ఉలిగయ్య, కౌతాళం, బదినేహల్ సొసైటీ చైర్మన్లు వెంకటపతిరాజు, మారెప్ప, కూటమి నాయకులు రామాం జనే యులు, విజయ్, టీడీపీ నాయకులు వల్లూరు అడివప్పగౌడ్, రా జానం దు, ఉప్పరహల్ సాయిబాబ, ఎరిగేరి బసవరాజు, ఏసీ వీరేష్, సొసైటీ డైరెక్టర్లు వీరేష్, నబిసాబ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాని సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి : జనసేన

మంత్రాలయం : ప్రధాని మోదీ సభకు భారీ ఎత్తున జనసైని కులుం, ప్రజలను తరలి రావాలని మంత్రాల యం జనసేన నియోజ కవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఐక్యవాల్మీకి పోరాట కమిటి రాష్ట్ర అధ్యక్షుడు బీ. లక్ష్మన్న అన్నారు. బుధవారం ఆయన మాట్లడుతూ నియోజక వర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాలు ప్రజలకు జీఎస్టీ తగ్గింపు ధరలపై అవగాహనతో పాటు ఆయా గ్రా మాల నుంచి ప్రజలను బస్సుల్లో సురక్షితంగా తీసుకెళ్లి గమ్యం చేరేం త వరకు జనసేన ఆయా మండల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. బస్సుల్లోనే భోజనం, నీరు, అల్పాహారం, పండ్లు వంటి ఏర్పాట్లు పూర్తి చేశామనిన్నారు. కూ టమి నాయకులు, అధికారులు సమన్వయంతో మోదీసభను విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మిగనూరు టౌన్: కర్నూలు, నంద్యాల జిల్లాలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి దయాసాగర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో దయాసాగర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారన్నారు. అయ్యప్ప రెడ్డి, రాజశేఖర్, చరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి: ఎమ్మెల్యేలు

ఎమ్మిగనూరు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): కర్నూలులో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై నేడు నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ సందర్భంగా వస్తున్న ప్రధాని మోదీ ను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, కొవ్వూరు, తణుకు ఎమ్మెల్యేలు వెంకటేశ్వర రావు, రాధాకృష్ణలు పిలుపునిచ్చారు. ప్రధాని సభకు జనసమీకరణపై పరిశీలకులుగా వచ్చిన కొవ్వూరు, తణుకు ఎమ్మెల్యేలు వెంకటేశ్వర రా వు, రాధాకృష్ణలు స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డితో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్నూలు పట్టణ సమీపంలోని నన్నూరు టోల్ ప్లాజా దగ్గర జరిగే భారీ బహిరంగ సభకు దేశప్రధాని నరేంద్ర మోదితో పాటు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌లు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నారన్నారు. నభూతో నభవిష్యత్ అన్న విదంగా నిర్వహిస్తున్న ప్రధాని సభకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి దాదాపు 25వేల మంది రానున్నారన్నారు. ప్రజలు సభకు హాజరై ప్రధానసభను విజయవంతం చేయాలని కోరారు.


ఎమ్మెల్యే బీవీ స్వగృహంలో మాట్లాడుతున్న కొవ్వూరు, తణుకు ఎమ్మెల్యేలు

హామీలు నెరవేర్చాకే ప్రధాని రావాలి : వామపక్షాలు

● మంత్రాలయంలో గో బ్యాక్ నరేంద్ర మోదీ ర్యాలీ



మంత్రాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న పీఐ, సీపీఎం, ఏఐవైఎఫ్ నాయకులు

మంత్రాలయం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఏపీకి ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనకు రావాలని సీపీఐ, సీపీఎం, ఏఐవైఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో గోబ్యాక్ నరేంద్ర మోదీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్, సీపీఎం నాయకులు జయరాజు, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు జాఫర్‌పటేల్, మండలాధ్యక్ష, కార్యదర్శులు చిన్న, రాజు డిమాండ్ చేశారు. అంబేడ్కర్ సర్కిల్ నుంచి రాఘవేంద్ర సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ నాయకులు అనిల్, రాజు, దానేలు, గాబ్రేల్, లక్ష్మణ్ నాయక్, ప్రాణేష్, ఆంద్రేయ, షేక్షావళి, ఎలిషా, మహమ్మద్, రాహుల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు అమలు చేయకుండా ఏపీకి వస్తున్న మోదీకి నిరసనగా వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఏపీకి ఎలాంటి హామీలు నెరవేర్చని మోదీ ఏపీకి రావడం దారుణం అన్నారు.

ఎమ్మిగనూరు టౌన్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించలేని ప్రధాని మోదీ గో బ్యాక్ అంటూ వామపక్ష పార్టీ నాయకులు రంగన్న, గోవిందు, రాజులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక సోమప్ప సర్కిల్ నందు ఈ నెల 16న కర్నూలు జిల్లాలో మోదీ పర్యటనను వ్యతిరేకిస్తూ గో బ్యాక్ మోదీ అంటూ నల్ల జెండాలతో నిరసన తెలిపారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ అంటున్న ఎన్‌డీఏ ప్రభుత్వం ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ప్రకటించాలన్నారు. తెలుగుదేశం, వైఎస్సార్ పార్టీలు మోడీ చేతుల్లో కీలుబొమ్మలుగా పని చేస్తున్నాయన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని, విభజన అనంతరం బీజేపీ ప్రభుత్వంలోని వెంకయ్యానాయుడు పది సం వత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారన్నారు బీజేపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జీఎస్టీ పేరుతో సా మాన్యుడి నడ్డి విరి చి రూ.55లక్షల కోట్లు వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ పాలన కేవలం కార్పొరేటర్లకు అనుకూలమైన చట్టాలు చేయడం తప్ప దేశంలో ఉన్న సామాన్య మధ్యతరగతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలను మార్పు చేసే దిశగా జరగడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు రాజీవ్, మద్దిలేటి, ప్రసాద్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

బిందు సేద్యంపై రైతులకు అవగాహన

మంత్రాలయం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి: బిందుసేద్యంపై బుధవారం రైతులకు అవగహన కల్పించనున్నట్లు ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, ఏపీడీ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. బుధవారం బూదూరులో బిందుసేద్యంపై యాసిడ్ ట్రీట్‌మెంట్ ద్వారా డ్రిప్ పైపులు శుభ్రత విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. బిందుసేద్యం వల్ల రైతులకు నీటి వినియోగం, కలుపు, క్రిమిసంహారిక మందుల పిచికారీ చేయడం వంటి అదనపు ఖర్చులు మిగులుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, డీసీవో వీరేష్, లక్ష్మన్న పాల్గొన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో గుంటూరు రూరల్ ఎమ్మెల్యే


శ్రీమతంలో ప్రదక్షిణ చేస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్‌కుమార్

మంత్రాలయం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని భాష్యం స్కూల్స్ అధినేత, గుంటూరు రూరల్ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ముఖద్వారం వద్ద ఈయనకు మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, వెంటేష్ జోషి, సురేష్ కోణాపూర్, ఐపీ నరసిం హా మూర్తి ఘనంగా స్వాగతం పలికారు. మఠం పండితులు రాఘవేంద్రస్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. మఠం ఏఏఓ మాధవశెట్టి, అనంత పురాణిక్, జయతీర్థఆచార్, వ్యాస రాజాచార్, మల్లికార్జున స్వామి, రంగస్వామి, టీడీపీ నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నందవరం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ మండల కన్వీనర్ కాశీంవలి అన్నారు. మండల పరిదిలోని కనకవీడు పేట గ్రామాల మద్య 10 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఉన్న మొక్కలు, ముళ్ల కంపలను బుధవారం టీడీపీ మండల పార్టీ కన్వీనర్ కాశీంవలీ, సహకార సంఘం మండల అధ్యక్షుడు దర్మాపురం గోపాల్ స్థలం పనులు ప్రారంబించారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పేట గ్రామానికి 10 ఎకరాలు ఇంటి పట్టాల స్థలం కేటాయించారని, వాటి దగ్గర క్లీన్ చేయించి పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారన్నారు. నాయ కులు సత్యారెడ్డి, డబ్బా ఈరన్న, సామేలు, ఉదయ్‌గౌడు, వీరేష్ పాల్గొన్నారు.

ముగిసిన తేనెటీగల పెంపకంపై శిక్షణ

ఎమ్మిగనూరు రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న తేనె టీగల పెంపకం శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముసిగినట్లు కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో 29మందిని నల్లమల హనీ బీ పార్కు తేనెటీగల నిపుణులు రమేష్ ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన వారికి సర్టిఫికెట్లతో పాటు తేనెటీగల పెంపక బుట్టలను అందజేయడం జరిగిందన్నారు. కేవీకే శాస్త్రవేత్తలు, శిక్షకులు పాల్గొన్నారు.

రబీ సాగుకు సిద్ధం

● సస్యరక్షణ చర్యలు తప్పనిసరి
● వ్యవసాయధికారుల సూచనలు

గోనెగండ్ల, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ఖరీఫ్ సాగు ముగిసింది. ఇక రబీసాగుకు రైతన్నలు సిద్ధమవుతున్నారు. ఖరీఫ్ సాగుకు రబీ సాగుకు మధ్యలో రైతులు పలు రకాల పంటలను సాగు చేశారు. గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం మండలాలలో ఈ రబీ సీజన్‌లో దాదాపు 30వేల ఎకరాల పైగానే సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ రబీలో పప్పుశనగ, వేరుశనగ, వరి, కంది, మొక్కజోన్న, పెసర, మినుములు, ఉల్లి, మిరప, పంటలను బావులు, బోర్ల కింద సాగు చేస్తారు. అలాగే గాజులదిన్నె ప్రాజెక్టు కింద రబీ సీజన్‌లో దాదాపు 13000 ఎకరాలు సాగు చేసేందుకు రైతన్నలు సిద్ధమయ్యారు. ఇందుకు గాను వ్యవసాయశాఖ అధికారులు సాగు చేస్తున్న పంటల పట్ల అప్రమత్తంగా ఉండి సస్యరక్షణ చర్యలు తీసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచనలు చేస్తున్నారు. ఈ రబీ సీజన్‌కు గాను పప్పుశనగ ను సబ్సిడీ కింద రైతన్నలు ఇస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలుపుతున్నారు.



రబీలో పప్పుశనగ పంట పట్ల తీసుకోవాల సిన జాగ్రత్తలు:

ఈ రబీసీజన్‌లో పప్పుశనగ పంటను ఈ ప్రాంతాంలో ఎక్కువగా సాగు చేస్తారు. ఈ పంట చలికి పండే పంట కావున రైతులు సాగు చేసేందుకు ఇష్టపడతారు. సాగు చేసుకునే రైతులు అక్టోబరు రెండవ పక్షం నుంచి నవంబరు మొదటి పక్షం వరకు సాగు చేసుకోవచ్చును. అలాగే అధిక దిగుబడులు ఇచ్చే రకాలైన నంద్యాల గ్రామ్ 1267(ఎన్‌బీఈజీ1267)నంద్యాల గ్రామ్ 776, 857,452, 49, ధీర(ఎన్‌బీఈజీ 47)రకాలను ఎన్నుకొని ఎకరంకు 30 నుంచి 35 కేజీల విత్తనంను వాడుకోలి. విత్తనాలను విత్తే ముందు ప్రతి కిలో విత్తనాలకు 10 గ్రామములు ట్రైకొడెర్మవిరిడి పొడిని మరియూ థైరమ్ 3గ్రాములు లేదా కార్బేండాజిమ్ 2.5 గ్రామలతో విత్తన శుద్ధి చేయడం వలన రోగాలు చాలా వరకు తగ్గుతాయి.

వేరుశనగ:

ఆ ప్రాంతంతో ని రైతులు ఖరీఫ్ చివరి దశలో వేరుశనగ పంటను సాగు చేయడం వలన రబీ సీజన్ ప్రారంబదశలో వేరుశనగ పంట కాయ అభివృద్ధి దశలో ఉంది. ప్రస్తుతం వాతావరణ పరస్థితులతకు వేరుశనగలో కాండం తెగులు మరియూ తిక్కా ఆకు మచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు రైతులు హెక్సాకోనజోల్ 2మిలీ లేదా క్లోరోథలోనిల్ 2గ్రాములు లేదా టెబుకోనజోల్ 1 మిలీ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

వరి:

ప్రస్తుతం వరి పంట కంకి ప్రారంభ దశ నుంచి గింజ అభివృద్ధి దశలో ఉంది. ప్రస్తుతం వాతావరణ పరస్థితులకు వరి లో సుడిదోమ ఆశించ డానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

నివారణకు అసిఫేట్ 1.5 గ్రాములు, లీటరు నీటిలో పిచికారి చేసుకోవాలి. సుడిదోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే పైమెట్రోజిన్ 0.6 గ్రామలు లేదా డైనోఫ్యూరాన్ 0.4 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

కంది:

గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు ప్రాంతాలలో రైతులు కంద పంటను ఎక్కువగా సాగు చేశారు. ప్రస్తుతం కంది పంట శాకీయ దశనుంచి పూత దశలో ఉంది. ప్రస్తుతం వావరణ పరస్థితులకు కందిలో మారుకా మచ్చల పురుగు మరియూ పచ్చ పురుగు సోకినట్లు గమనించ వచ్చును. నివారణకు ముందుగా వేపనూనె 5మిలీ పిచికారి చేసుకోవాలి. ఉధృతిని బట్టి క్లోరోపైరిఫాస్ ను 2.5 మిల్లీ లేదా ప్రొఫెనోపాస్ 2.0 మిల్లీ లేదా ఎమామెక్టిన్ బెంజోమోట్ 0.3గ్రామలు లీటర్ నీటిలో పిచికారి చేసుకోవాలి.

మొక్క జొన్న :

ప్రస్తుతం మొక్కజోన్న పంట శాఖీయ దశ నుంచి కొత దశలో ఉంది. ప్రస్తుతం మొక్కజోన్న పంటలో కత్తెర పురుగు మరియూ ఆకు మాడు తెగులు వ్యాప్తి చెందాయి. అందుకు గాను ఎమామోక్టిన్ బెంజోయోట్ 0.3 గ్రాములు మరియూ కార్బేండజిం, మాంకోజెబ్ 2 గ్రాముల లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. తేమను వినియోగించుకొని రైతులు నత్రజని ఎరువును 30 నుంచి 35 రోజులకు మరియూ 50 నుంచి 55 రెజుల మధ్యలో పై పాటు గా వేసుకోవాలి

పెరస మరియూ మినుములు:

పెసర మరియూ మినుము కాయ అభివృద్ధి దశలో ఉంది. ఈదశ లో మారుక గూడు పురుగు అశించే అవకాశం ఉంది. పురుగు ఉధృతి ఆధికంగా ఉంటే ఒక లీటర్ నీటికి నోవాల్యురాన్ 1.0 మిల్లీ లేదా స్పైనోసాడ్ 0.3 మీల్లి లేదా ఫ్లూబెండియామైడ్ 0.2 మిల్లి పిచికారి చేసి ఈ పురుగును నివారించవచ్చును.

ఉల్లిసాగు:

ప్రస్తుతం సీజన్‌లో ఉల్లిగడ్డలో తామర పురుగు మరియూ గడ్డ కుళ్లు తెగులు ఆశించింది. తామర పురుగుల నివారణకు పిప్రోనిల్ 2.0 మిల్లీ లేదా ధయామిధాక్సామ్ 0.2 గ్రాముల ఒక లీటర్ లో కలిపి వాతవరణ పరస్థితులు గమనించి పిచికారి చేసుకోవాలి. గడ్డ కుళ్లు నివారణకు ట్రైకోడెర్మావిరిడి 5.0 గ్రాములు సూడోమోనాస్ 5.0 గ్రాములు సేంద్రియ ఎరువులో కలిపి చల్లుకోవాలి.

మిరప పంట సాగు:

మిరప పంట ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్నది. ప్రస్తుతం పంట శాఖీయ దశలో ఉంది. ఈ పరస్థితులలో తామరపురుగు, పట్టపురుగు, ఆశించడానికి అనుకూలము.

తామర పురుగు నివారణకు నీలం మరియూ పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 30 నుంచి 40 వరకు పెట్టుకోవాలి. అలాగే 10000పీపీఎం వేప నూనె ను 1.0 మిల్లీ లేదా అసిటమాప్రిడ్ 0.2 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పచ్చపురుగు నివారణకు ఎమామెక్టిన్ బెజోయోట్ 0.3 గ్రాములు లేదా స్పైనోపాడ్ 0.3మిల్లి లీటరు నాటికి కలిపి పిచికారి చేయాలి.

సస్యరక్షణ చర్యలతో దిగుబడులు సాధ్యం: గ రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి వ్యవసాయ శాఖ అధికారుల సలహాలతో పంటలపట్ల జాగ్రత్తలు తీసుకుంటే రబీ సీజన్‌లో అధిక దిగుబడులు సాధ్యం అవుతుంది. అలాగే ప్రభుత్వం పప్పుశనగ సాగు చేసి రైతులకు సబ్సిడీ పై విత్తనాలు అందిస్తున్నారు.

కూటి కోసం.. కూలి కోసం

కడుపు నిండని కూలి జనం వలసబాట పట్టారు.. ఇంటిల్లిపాది మూటముల్లె సర్దుకుని పనుల కోసం పయనమయ్యారు.. దీంతో జనం లేక చింతకుంట చిన్నబోయింది. అలాగే కోసిగిలోని 9వ వార్డు రామక్కమ్మవ్వ కాలనీ, చిన్నభోంపల్లి, వందగల్లు, నేలకోసిగి, దుద్ది, చిర్తనకల్, సాతనూరు, సజ్జలుగుడ్డం, జంపాపురం, ఐరంగల్ తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కూలీలు వలసబాట పట్టారు. స్థానికంగా ఏవైనా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని వారంతా వేడుకుంటున్నారు.

- కోసిగి(ఆంధ్రజ్యోతి)


పిల్లాపాపలతో వలస వెళుతున్న కోసిగి మండలం రామక్కమ్మవ్వ కాలనీ వాసులు

అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడు : ఎస్టీయూ

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎస్టీ యూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగారని, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తి గడించారని కొనియడారు. రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన అబ్దుల్ కలాం కలలు కనండి వాటిని సాకారానికి కృషి చేయాలని తన ప్రసంగాలతో విద్యార్థులు, యువతలో స్ఫూర్తి నింపారని గుర్తు చేశారు. ఎస్టీయూ నాయకులు నాగరాజు, బసవరాజు, ప్రసన్నరాజు, బాబయ్య, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు/నంద్యాల
జిల్లా వార్తలు
గురువారం 16 అక్టోబరు 2025






జైరాజ్ ఇస్పాత్ ఐరన్ పరిశ్రమ



రాయలసీమ ముఖద్వారమైన కర్నూలులో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోంది. పరిశ్రమలకు గేట్‌వేగా మార్చాలని సీఎం చంద్రబాబు సంకల్పం. రాష్ట్ర విభజన తరువాత ఓర్వకల్లు కేంద్రంగా పారిశ్రామిక హబ్ అభివృద్ధికి ప్రత్యేక కృషిచేశారు. ప్రపంచంలోనే తొలి వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ యూనిట్ ప్రారంభించారు. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ యూనిట్‌కు బీజం వేశారు. జైరాజ్ ఇస్పాత్ ఐరన్ పరిశ్రమలకు భూమి పూజచేశారు. ఒప్పందం చేసుకున్న వివిధ పరిశ్రమలు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్న సమయంలో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఐదేళ్లు ఇసుమంత అభివృద్ధి జరగలేదు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఓర్వకల్లు పారిశ్రామిక దిశగా అడుగులు వేస్తోంది. ప్రధా ని మోదీ సారథ్యంలో కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం దన్నుగా నిలిచింది. డ్రోన్ సిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. నేడు ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. పారిశ్రామిక నగరి ఓర్వకల్లుపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

ప్రగతి పరుగులు



- పారిశ్రామిక నగరిగా ఓర్వకల్లు
- రూ.2,786 కోట్లతో ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి
- పరిశ్రమలకు గేట్‌వేగా సీమ ముఖద్వారం
- 340 ఎకరాల్లో డ్రోన్ సిటీ
- రేపు శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోదీ

కర్నూలు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ జిల్లాల్లో కరువు, వలసలు నివారించాలంటే పారిశ్రామిక ప్రగతి, ప్రాజెక్టులు ముఖ్యమని సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. 2014-19 మధ్య ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పారిశ్రామిక ప్రగతి సాధించాలని అప్పటి సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టిసారించారు. ఓర్వకల్లు పారిశ్రామిక హబ్, కొలిమిగండ్ల సిమెంట్ హబ్, నందికొట్కూరు మెగా సీడ్ హబ్ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టిసారించారు. ఆదిశగా వేగంగా అడుగులు వేశారు. ఓర్వకల్లు హబ్ కేంద్రంగా ఆసియాలోనే అదిపెద్ద వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ యూనిట్ ఏర్పాటు చేశారు. జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. ప్రపంచంలోనే తొలి పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ పవర్ ఉత్పత్తి యూనిట్ 3,230 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటుకు నాంది పలికారు. నందికొట్కూరు దగ్గర మెగా సీడ్ హబ్, జైన్ ఇరిగేషన్ ప్లాంట్‌కు శ్రీకారం చుట్టారు.

మిగతా 2లో...

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలి
- డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

4

సహచర మంత్రులతో అచ్చెన్నాయుడు సమీక్ష

3

ప్రధాని సభకు ఏర్పాట్లు పూర్తి

3





ప్రగతి పరుగులు

పారిశ్రామిక నగరిగా ఓర్వకల్లు

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ హయాంలో ప్రగతి ఎండమావిగా..

ఒక్కో పరిశ్రమ పట్టాలు ఎక్కుతున్న సమయంలో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. పారిశ్రామిక ప్రగతి ఎండమావిగా మారింది. ఒప్పందం చేసుకున్న పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయకుండానే వెనకడుగు వేశారు. ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటుకు కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక పారిశ్రామిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా చేయూతగా నిలిచింది. ఫలితంగా జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు ఒక్కొక్కటిగా ఓర్వకల్లు వైపు అడుగుల వేస్తున్నాయి. కీలకమైన పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందన వారే కావడం పారిశ్రామిక ప్రగతికి ఊతం ఇచ్చింది.

2,612ఎకరాల్లో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ..

హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ (హెచ్‌బీఐసీ)లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద 2,612ఎకరాల్లో రూ.2,786 కోట్లతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి కేంద్రం ముందుకొచ్చింది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎన్‌ఐసీడీపీ)లో భాగంగా ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల అభివృద్ధికి కేంద్రం ఆమోదం ముద్రవేసింది. దీని వెనుకు సీఎం చంద్రబాబు, విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేశ్ కృషి ఎంతో ఉంది. ఫేజ్-1 కింద 2,612ఎకరాల్లో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీలో రూ.2,786 కోట్లతో మౌలిక వసతులు కల్పించేందుకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తిచేశారు. ఇక్కడ నాన్ మెటలిక్ మినరల్ పరిశ్రమలు, ఆటోమొబైల్ రంగం విడిభాగాలు తయారి, పునరుత్పాదక పరిశ్రమలు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ పరికరాలు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ హార్డ్‌వేర్, ఫార్మాస్యూటికల్స్, వజ్రాలు, బంగారు ఆభరణాల తయారీ, వస్త్ర ఉత్పత్తి రంగ పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్(ఎన్‌ఐసీడీసీ) ప్రత్యేక దృష్టిని పెట్టిం ది. ఆయా పరిశ్రమలు ఏర్పాటు ద్వారా రూ.12వేల కోట్లు పెట్టుబడులు, 45,071మంది యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని ల క్ష్యం. ఈపనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయబోతున్నారు.

నవ్యాంధ్రను డ్రోన్ హబ్‌గా..

నవ్యాంధ్రను డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ప్రత్యేక కృషి చేస్తున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సంపూర్ణ సహకారం అందిస్తుంది. రాష్ట్రాన్ని డ్రోన్ హబ్‌గా మా ర్చాలని ఇప్పటికే మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ పరిధిలో పాలకొనను, చింతలపల్లి, కొమ్మరోలు గ్రామా ల్లో 340 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. డ్రోన్ సిటీ అభివృద్ధి చేస్తే డ్రోన్ల తయారీ అసెంబుల్ యూనిట్లు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, టెస్టింగ్ అండ్ ఫ్లయింగ్ జోన్, డ్రోన్ పైలెట్ ట్రైనింగ్ సెంటర్, డ్రోన్ టెస్టింగ్ ట్రాక్, డ్రోన్ల మరమ్మతు కేం ద్రాలు వచ్చే అవకాశముంది. ఆయా విభాగాల్లో దాదాపు రూ.2వేల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని, తద్వారా 8-10వేల మంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఏపీఐఐసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దేశంలోనే మొట్టమొదటి డ్రోన్ హబ్ ఏపీలో ఏర్పాటు కాబోతుండడం, అందుకు ఓర్వకల్లు వేదిక కావడంతో కర్నూలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. 'ఓర్వకల్లు డ్రోన్ సిటీ' నిర్మాణానికి రేపు ప్రధాని శంకుస్థాపన చేయబోతున్నారు.

జపనీస్ సంస్థతో పాటు మరో ఐటీ..

ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో జపనీస్ సంస్థ, భారత్‌కు చెందిన మరో ఐటీ సంస్థ భాగస్వామ్యంతో 130ఎకరాల్లో రూ.14 వేల కోట్లతో భారీ సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు. ఇప్పటికే జపాన్ ప్రతినిధులు ఓర్వకల్లును పరిశీలించారు. ఈ పరిశ్రమ ఏర్పాటైతే ప్రత్యేక్షంగా, పరోక్షంగా 15 వేల మందికి ఉపాధి లభించనుంది. 1,200 ఎకరాల్లో ఈవీ హబ్ ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. ఈ ప్రాజెక్టులో దాదాపు రూ.13వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని అంచనా.

రిలయన్స్‌తో పాటు మరి కొన్ని సంస్థలు..


ఓర్వకల్లు కేంద్రంగా రూ.758కోట్లతో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడెక్ట్ సంస్థ వివిధ ఉత్పత్తుల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణ యం తీసుకుంది. దీంతో 500 మందికి ఉపాధి లభించనుంది. కాల్వ గ్రామంలో ఉన్న ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.33 కోట్లతో విస్తరించనుంది. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అలీప్ సంస్థ రూ.36.35కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముం దుకు వచ్చింది. ఇటీవలే అవసరమైన భూమిని కేటాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇలా ఓర్వకల్లు కేంద్రంగా పలు పరిశ్రమలు ఒప్పందం చేసుకోగా, మరిన్ని సంస్థలు ముందుకు రాబోతున్నాయి.

16న 16 ప్రాజెక్టులకు శంకుస్థాపన..

ఈ నెల 16న ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ జాతీయ రహదారులు, రైల్వే, రక్షణ, పారిశ్రామిక, పవర్, ఇంధన సంస్థ వంటి శాఖ దాదాపు రూ.13,429 కోట్ల అంచనాలతో నిర్మించబోయే 16 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈమేరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌తో పాటు కర్నూలు పీఎస్-3 వద్ద పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం రూ.2,886కోట్లతో అదనపు పవర్ గ్రిడ్ నిర్మాణం కోసం పునాది రాయి వేయనున్నారు.

శ్రీశైలంలో ప్రధాని, సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్

శ్రీశైలం, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటన సందర్భంగా బుధవారం ప్రధాని కాన్వాయ్‌తో పాటు, సీఎం చంద్రబాబు కాన్వాయ్‌లను ట్రయల్ రన్ చేశారు. సుండిపెంట హెలిప్యాడ్ నుంచి శ్రీశైలం వరకు ప్రధాని పర్యిటించే ప్రాంతాల్లో రెండు గంటల పాటు ట్రయల్ రన్ చేశారు. ఈ సమయంలో సుండిపెంట వైపు నుంచి శ్రీశైలం వైపు వెళ్లే వాహనాలను పోలీసులు నిలిపివేశారు.



శ్రీశైలంకు తరలివెళ్తున్న కూటమి శ్రేణులు

ప్రధాని మోదీ పర్యటనపై కొండంత ఆశలు

ఆత్మకూరు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల క్షేత్రానికి ప్రధాని నరేంద్రమోదీ గురువారం రానున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి కూటమి నేతలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఇందుకోసం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వీరికి బుధవారం సాయంత్రం శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దర్శనానికి వెసులుబాటు కల్పించారు. శ్రీశైలం తరలివచ్చిన వారందరికీ వసతి సదూపాయం కల్పించారు. గురువారం మోదీ పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు మహిళలు కాషాయపురంగు చీర, ఎరుపురంగు బ్లౌసు, పురుషులు తెల్లదుస్తులు ధరించి ఆహ్వానించేలా ఏర్పాట్లు చేశారు.

సమష్టి కృషితో సభను విజయవంతం చేద్దాం

● మంత్రి నారాయణ



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

నంద్యాల రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ సభను విజయవంతం చేద్దామని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం మున్సిపల్, రవాణాశాఖ, న్యాయ, విద్యుత్ శాఖ మంత్రులు నారాయణ, రాంప్రసాద్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, గొట్టిపాటి రవికుమార్, పత్తిపాడు, ఏలూరు ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, రాధాకృష్ణ, శాప్ ఛైర్మన్ రవినాయుడు, పార్టీ నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు ఆలం నరసనాయుడు సమావేశమై మోదీ సభ ఏర్పాట్లు, జనసమీకరణపై చర్చించుకున్నారు. సభ విజయవంతంపై బాధ్యతలు చేపట్టిన అధికారులు, నాయకులు, కార్యకర్తలకు మార్గదర్శకాలు చేశారు. సమీక్షలో మరిన్ని విషయాలపై చర్చించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రజల ఆర్థిక పురోగతికే జీఎస్టీలో మార్పులు చేశారన్నారు. రాష్ట్ర ప్రజలందరి తరఫున మోదీకీ ధన్యవాదాలు తెలిపేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభను చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పలు అభివృద్ధి పనులకు ప్రధాని శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శులు ఏవీఆర్ ప్రసాద్, రామచంద్రారావు, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి, గోస్పాడు, నంద్యాల మండల కన్వీనర్లు తులసీశ్వరరెడ్డి, విశ్వనాథరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సహచర మంత్రులతో అచ్చెన్నాయుడు సమీక్ష



రాగమయూరి ప్రధాని సభా సమీపంలో సహచర మంత్రులతో ప్రధాని ఏర్పాట్లపై సమీక్షిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఓర్వకల్లు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు బుధవారం సహచర మంత్రులతో సమీక్షించారు. ముందుగా మండలంలోని నన్నూరు రాగమయూరిలో సహచర మంత్రులు, స్థానిక ఎంపీ, ఉన్నతాధికారులతో కలిసి సభా ప్రాంగణాన్ని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ మీడియా సెంటర్, వీఐపీ రూట్స్, అగ్నిమాపక సదుపాయాల కల్పనను పరిశీలించారు. ఆ తర్వాత సహచర మంత్రులతో సమీక్షించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎటువంటి అడ్డంకులు లేకుండా సాధించడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విభాగం క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. రవాణా సదుపాయాల సమర్థత నిర్వహణ, పోలీసు యంత్రాంగం పర్యవేక్షణ, సభా నిర్వహణపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. వాహనాల మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై విభాగాధిపతులతో చర్చించారు. కార్యక్రమంలో సహచర మంత్రులు సత్యకుమార్ యాదవ్, టీజీ భరత్, నిమ్మల రామానాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమి ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న అచ్చెన్నాయుడు



సభా ప్రాంగణం సిద్ధం



రాగమయూరిలో ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ప్రధాని, ముఖ్యమంత్రి భారీ కటౌట్లు

ప్రధాని సభకు ఏర్పాట్లు పూర్తి

- జాతీయ రహదారుల వెంట కళకళలాడుతున్న ఆయా పార్టీల జెండాలు
- సభా ప్రాంగణం సమీపంలో భారీ కటౌట్లు

ఓర్వకల్లు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి గురువారం పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్‌హిల్స్ వద్ద పనులు పకడ్బందీగా పూర్తి చేశారు. రోడ్లు, కంప చెట్లు తొలగించడం, పార్కింగ్, రహదారులు తదితర పనులు పూర్తయ్యాయి. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ప్రజలకు భోజన సౌకర్యం, తాగునీరు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే.. రాగమయూరి పరిసర ప్రాంతాల్లో ఆయా పార్టీల జెండాలతో రాగమయూరి కళకళలాడుతున్నాయి. టోల్ ప్లాజా నుంచి పున్నమి రెస్టారెంటు వరకు రహదారిపై ఆయా పార్టీల జెండాలు ఏర్పాటు చేశారు. అలాగే రాగమయూరి పరిసర ప్రాంతాల్లో ప్రధాన కూడళ్లలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఫొటోలతో పెద్ద కటౌట్లు ఏర్పాటు చేశారు. ఆయా కూడళ్లలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ప్రధాన మంత్రి ఓర్వకల్లు విమానాశ్రయానికి రానుండడంతో ఆ పరిసర ప్రాంతాలను, కంపచెట్లను తొలగించి శుభ్రపరిచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు.



రోడ్డు పొడువునా జెండాలు

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

ఓర్వకల్లు, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. మండలంలోని నన్నూరు రాగమయూరిలో జరుగుతున్న పనులను బుధవారం మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్, కలెక్టర్ సిరి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ బస్సులు అనువుగా తిరగడానికి రోడ్లు మరింత వైడ్లింగ్, లెవలింగ్ చేయించాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. పార్కింగ్ ప్రదేశంలో ఎక్కువగా లైటింగ్, మైక్ సిసం ప్రాపర్‌గా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అయితే.. సభ ముగిశాక ప్రజలు సురక్షితంగా ఇంటికి వెళ్లేందుకు ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసు అధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



కలెక్టర్‌కు సూచనలు ఇస్తున్న మంత్రి సత్యప్రసాద్

కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే వెంకటరాజు, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్



సభా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం

నేడు ట్రాఫిక్ మళ్లింపు

ఉదయం 9 గంటల నుంచి రాత్రి వరకు ఆంక్షలు

కర్నూలు క్రైం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో గురువారం కర్నూలు, నంద్యాల జాతీయ రహదారిలో ట్రాఫిక్ అంక్షలు విధించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఇటు వైపు వచ్చే వాహనాలు దారి మళ్లించేలా చర్యలు తీసుకున్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ ఆంక్షలు ఉంటాయి.

కడప - నంద్యాల, కర్నూలు- హైదరాబాదు మీదుగా వెళ్లే వాహనాలు :

- పాణ్యం మీదుగా గడివేముల, మిడ్తూరు, బ్రాహ్మణకొట్కూరు, కొట్కూరు, కోల్లబాపురం, పూడూరు, అలంపూరు బ్రిడ్జి, అలంపూరు చౌరస్తా నుంచి హైదరాబాదు వైపు వెళ్లాలి.
- కర్నూలుకు వచ్చే వాహనాలు: అలంపూరు చౌరస్తా నుంచి కర్నూలుకు చేరుకోవాలి.

నంద్యాల- బెంగళూరు వైపు..

- పాణ్యం మీదుగా బనగానపల్లె, ఎన్.రాచర్ల, డోన్, బెంగళూరు వెళ్లాలి.
- పాణ్యం, తమ్మరాజుపల్లె, బేతంచెర్ల, డోన్ మీదుగా బెంగళూరు వెళ్లవచ్చు.
- సోమయాజులపల్లె, బేతంచెర్ల, డోన్ మీదుగా కూడా బెంగళూరు వెళ్లవచ్చు.

శ్రీశైలం నుంచి అనంతపురం వైపు..

ఆత్మకూరు మీదుగా బండి ఆత్మకూరు, పాణ్యం, బనగానపల్లె, రాచర్ల, డోన్ మీదుగా అనంతపురం వెళ్లాలి.

ఆత్మకూరు నుంచి బళ్లారి వైపు..

ఆత్మకూరు నుంచి బ్రాహ్మణకొట్కూరు, కొళ్లబాపురం, పూడూరు, అలంపూరు బ్రిడ్జి అలంపూరు చౌరస్తా మీదుగా వెళ్లి శాంతినగర్, బళ్లారి వెళ్లాలి.

అనంతపురం- హైదరాబాదు వైపు:

గుత్తి మీదుగా జొన్నగిరి, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి ఆదోని, మంత్రాలయం, మాధవరం రాయచూరు మీదుగా హైదరాబాదు వెళాలి. దీంతో పాటు ఆదోని వరకు వచ్చి అక్కడి నుంచి ఎమ్మిగనూరు, నందవరం, నాగులదిన్నె మీదుగా అయిజ నుంచి హైదరాబాదు వైపు వెళ్లవచ్చు.

బళ్లారి నుంచి హైదరాబాదు వైపు

ధనాపురం క్రాస్ మీదుగా ఆదోని, మాధవరం, రాయచూరు, హైదరాబాదు వెళ్లాలి. ఆదోని శిరిగుప్ప చెక్‌పోస్టు నుంచి ఆదోని వచ్చి ఎమ్మిగనూరు, నందవరం, నాగలదిన్నె, అయిజ నుంచి హైదరాబాదుకు వెళ్లవచ్చు. కోడుమూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఉల్చాల వై.జంక్షన్ వద్ద చేరుకుని యేల్కూరు బంగ్లాస్, విష్ణు టౌన్‌షిప్ ఎ మీదుగా సంతోష్‌నగర్ చేరుకుని అక్కడి నుంచి హైదరాబాదు హైవే వైపు వెళ్లవచ్చు.

నంద్యాల నుంచి కర్నూలుకు వచ్చే వాహనాలు

- తమ్మరాజుపల్లె, బేతంచర్ల, డోన్ మీదుగా కర్నూలుకు రావాలి.
- తమ్మరాజుపల్లె, కాల్వబుగ్గ, ఎంబాయి, రామళ్లకోట, వెల్దుర్తి మీదుగ కర్నూలు వైపు రావచ్చు.
- ఓర్వకల్లు నుంచి వచ్చే వాహనాలు కన్నమడకల, చౌత్కూరు, కడుమూరు, మిడ్తూరు, నందికొట్కూరు వైపు మీదుగా హైదరాబాదు వెళ్లాలి.





పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న అచ్చెన్న

నేడు పరిశ్రమలకు ప్రధాని శంకుస్థాపన

- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



బనగానపల్లె, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు రాష్ట్రంలో రూ.13,429 కోట్ల విలువైన పరిశ్రమలకు శంకుస్థాపన, పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. బనగానపల్లెలో బుధవారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబుతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారని తెలిపారు. అనంతరం కర్నూలు జిల్లా, నన్నూరు సమీపంలోని రాగమయూరి గ్రీన్ హిల్స్ వెంచర్ నుంచి ఏపీలో చేపట్టిన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రధాని సభకు బనగానపల్లె నియోజకవర్గం నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సమావేశానికి హాజరయ్యే ప్రజలకు, కార్యకర్తలకు, మహిళలకు ప్రత్యేకంగా భోజన, మంచినీటి సౌకర్యం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు. జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు కలిగే లాభాలను ప్రధాని మోదీ, చంద్రబాబునాయుడు వివరించనున్నట్లు తెలిపారు. లక్షలాదిగా ఉమ్మడి కర్నూలు జిల్లాలనుంచి ప్రజలు, కూటమి కార్యకర్తలు తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలి
- డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష



ప్రధాని సభ ప్రాంగణం వద్ద పోలీసుల బందోబస్తు

కర్నూలు క్రైం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విధుల్లో పో లీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రధాని పర్యటన మినిట్ టూ మినిట్ ప్రోగ్రామ్, రూట్ మ్యాప్, రాగమయూరి బహిరంగ సభ, గూగుల్ జియో మ్యాప్‌ను తెరపై చూపిస్తూ రాష్ట్ర డీజీపీకి వివరించారు. ప్రధాని పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. బందోబస్తు విధులు నిర్వహించే ఐపీఎస్ అధికారులకు డీజీపీ పలు సూచనలు చేశారు. ప్రధాని పర్యటనలో భద్రతా పరమైన అంశాలను అడిగి తెలుసుకున్నారు. కింది స్థాయి పోలీసు సిబ్బందిని మానిటరింగ్ చేస్తూ బాగా పని చేయాలన్నారు. కేటాయించిన విధులలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ ప్రధాని పర్యటనలో ఏ విధమైన ఇబ్బందులు రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రధాని పర్యటన సాఫీగా ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూ డాలన్నారు. బహిరంగ సభకు ఎక్కడినుంచి ఎన్ని బ స్సులు వస్తున్నాయని, ప్రతి విషయంపై అవగాహన ఉండాలని సూచించారు. గ్యాలరీలలో ఉండే క్రౌడ్ పట్ల సెక్టార్ ఇన్‌చార్జి ఐపీఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్‌షో ఉన్న చోట బారికేడ్స్, రోప్ పార్టీలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అవసరం అ యితే వలంటీర్ల సహకారం తీసుకోవాలని డీజీపీ సూ చించారు. రోడ్డు మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు, కాన్వాయ్‌లు, ఎయిర్‌పోర్టు, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ సభకు ఇరువైపులా అప్రమత్తంగా ఉండాలన్నా రు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా బస్సులు, ఆటోలు రోడ్డుపై ఆపకుండా పక్కకు ఆపేలా చూసుకోవాలన్నారు. అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అవసరమైన చోట్ల నన్నూరు టోల్‌గేటు వద్ద అత్యవసరమైతే పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్‌షో ఉన్న చోట పబ్లిక్ గ్యాలరీలలో ముందు ఉన్న ప్రజలు లేచి నిలబడి గుమికూడకుండా వెనుక ఉన్న ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా చూసుకోవాలన్నారు. బహిరగ సభ వద్ద మఫ్టీ పోలీసులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీవీఐపీలు వెళ్లేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, సత్యయేసుబాబు, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, ఫక్కీరప్ప, సీతారాం, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, జగదీష్, కృష్ణకాంత్, ఫేల్కె, నచికేత్ విశ్వనాథ్, దీపికా పాటిల్, కృష్ణ కాంత్ పటేల్, సీతారాం, పరమేశ్వరరెడ్డి, చక్రవర్తి, శ్రీనివాసరావు, గంగాధర్ రావు, ధీరజ్ కునుబిల్లి, దేవరాజ్, సుమిత్ సునీల్, కమాండెంట్ ఆనంద్ రెడ్డి, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు ఉన్నారు.

భద్రతా ఏర్పాట్ల పరిశీలన

ప్రధాని మోదీ గురువారం కర్నూలులో పర్యటిస్తున్న సందర్భంగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా బుధవారం సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను, బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. రాగమయూరి గ్రీన్‌హిల్స్ వద్ద సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభను అడిషనల్ డీజీ ఎన్. మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్; ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి డీజీపీ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధాని మోదీ పర్యటించే ప్రదేశాలలో హెలిప్యాడ్, బారికేడ్లు, వీఐజీ గ్యాలరీలు, కమాండ్ కంట్రోల్, రోడ్డు మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ప్రదేశాల తదితర ప్రాంతాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను డీజీపీ పరిశీలించారు. ప్రధాని పర్యటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచనలు చేశారు.



సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు



విద్యుత్‌శాఖ ఏర్పాట్లపై మంత్రి రవికుమార్ సమీక్ష



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

కల్లూరు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): భారత ప్రధాని నరేంద్రమోదీ కర్నూలు పర్యటన సందర్భంగా విద్యుత్‌శాఖ తీసుకుంటున్న చర్యలపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం నగరంలోని హోటల్‌లో ఆయన ఉమ్మడి జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా జిల్లాలో ఆర్‌డీఎస్‌ఎస్ (రివ్యాంప్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) పనులు వాటి పురోగతిపై మంత్రి సూచనలు చేశారు. అలాగే పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ వినియోగదారులకు త్వరితగతిన పనులు పూర్తిచేసి నాణ్యమైన 9 గంటల విద్యుత్ సరఫరా అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలని లోఓల్టేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అందుకోసం అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. ఏపీ ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌కు రానున్న ఐదు సంవత్సరాలకు విద్యుత్ అవసరాల దృష్ట్యా ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ల ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో విద్యుత్ ప్రమాదాల వల్ల మరణించిన వారికి పరిహారం త్వరితగతిన అందించాలని, కారుణ్య నియామకాలను త్వరగా భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ఏపీ ట్రాన్స్‌కో చీఫ్ ఇంజనీర్ కృష్ణకుమార్, కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్‌ఈ ఆర్.ప్రదీప్‌కుమార్, ఓ అండ్ ఎం ఎస్‌ఈ వెంకటేశ్వర్లు కర్నూలు, నంద్యాల విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటన షెడ్యూల్ ఖరారు





నంద్యాల, అక్టోబరు15(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటన షెడ్యూల్ ఖరారైంది. గురువారం ఉదయం ఉదయం 7.20 గంటలకు ఢిల్లీలో బయల్దేరి 9.50 గంటలకు కర్నూలు (ఓర్వకల్లు) విమానాశ్రయానికి చేరుకోనున్నారు. 9.55కి బయల్దేరి 10.40 గంటలకు సున్నింపెంట హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన 10.55కి భ్రమరాంబ అతిథి గృహానికి చేరుకుంటారు. ఆ తర్వాత 11.15 గంటలకు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని... మధ్యాహ్నం 12.10 గంటలకు శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి చేరుకుంటారు. ఆ తర్వాత 12.40కి బయల్దేరి భ్రమరాంబ అతిథి గృహానికి చేరుకుంటారు. 1.35 సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకుని.. అక్కడి నుంచి 1.40 విమానంలో బయల్దేరి 2.20 కర్నూలు(ఓర్వకల్లు) విమానాశ్రయానికి చేరుకుంటారు. రోడ్డు మార్గాన 2.30కి సభ ప్రాంగణానికి హాజరవుతారు. సభ ముగించుకుని సాయంత్రం 4.45 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయల్దేరుతారు.

నగరంలో సందడి

- జన సమీకరణలో నాయకులు





కర్నూలు అర్బన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ సభకు నగరం ముస్తాబైంది. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పది రోజులుగా సమన్వయ సమీక్షలు, ఏర్పాట్ల పరిశీలనలు చేస్తూ వచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల్లో మకాం వేసి పర్యవేక్షణ చేశారు. అంతిమంగా కూటమి పార్టీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని గురువారం నాడు విజయవంతం చేసేందుకు అవసరమైన వ్యూహాలతో సిద్ధమయ్యారు. కర్నూలు, కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గం నుంచి 50 వేల మంది దాక తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మిగిలిన ప్రతి నియోజకవర్గం నుంచి 25 వేల మందిని సభకు తరలించాలనే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కర్నూలు నియోజకవర్గం నుంచి దాదాపు 75 వేల మందిని తరలించేందుకు మంత్రి టీజీ భరత్ టార్గెట్ పెట్టుకున్నట్లు సమాచారం.

ఫ్లెక్సీలతో నిండిన రోడ్లు

కర్నూలు నగరంలోని పలు కూడళ్లు.. ప్రధాన రహదారులు రంగులు, తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలతో నిండి పోయాయి. కూటమి పార్టీలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు పోటాపోటీగా ఎన్నడూ లేని విధంగా భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. రాజవీహార్, కలెక్టరేట్, టీడీపీ కార్యాలయం సర్కిల్, సి.క్యాంప్, నంద్యాల చెక్ పోస్టు, రాయలసీమ యూనివర్సిటీ, తాండ్రపాడు, మీదుగా టోల్ ప్లాజా వెళ్లే రహదారి వరకు ఇటు కొత్త బస్టాండ్, చౌరస్తా, చెన్నమ్మ సర్కిల్ గుర్తిం పెట్రోల్ బంక్ మీదుగా హైవే వైపు భారీ ప్లెక్సీలు, జెండాలతో రోడ్లు కళ..కళ లాడుతున్నాయి. విద్యుత్ దీపాలతో కూడళ్ల మెరిసిపోతున్నాయి.



ముస్తాబైన రోడ్లు, డివైడర్లు

నగరంలోని ప్రధాన రహదారుల్లో డివైడర్లకు రంగులు వేశారు. అందమైన పూల మొక్కలు, కుండీలను ఏర్పాటు చేశారు. రోడ్లపై గుంతలు లేకుండా నగరంలోని రహదారులంతా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

నగరానికి చేరుకున్న ఎమ్మెల్యేలు

కర్నూలు నగరానికి బుధవారం రాత్రి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు చేరుకున్నారు. గురువారం సభకు వచ్చే ప్రతి కార్యకర్తకు భోజన సదుపాయాల్లో ఎలాంటి తేడాలు రాకుండా అవసరమైన ఏర్పాటు చేసుకున్నారు. కర్నూలు చుట్ట పక్కల పొలాల్లో ప్రత్యేక వంటశాలలు ఏర్పాటు చేశారు. నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో మంత్రి టీజీ భరత్ సుమార్ 60 వేల మందికి భోజనానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.